




# విజయభాను






విశాఖపట్నం, మంగళవారం 09-02-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 128 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## నిర్మాణాలను త్వరగా పూర్తి చేయండి

### విశాఖ ఏఎంఆర్‌డీఏ పరిధిలోని ప్రాజెక్ట్‌లపై సీఎం సమీక్షా సమావేశం



విశాఖపట్నం : అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. విశాఖ, ఏఎంఆర్‌డీఏ పరిధిలోని ప్రాజెక్ట్‌లపై సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. కరకట్ట రోడ్డును 4 లైన్లుగా విస్తరించే ప్రతిపాదనపై సీఎం జగన్‌కు అధికారులు వివరాలు అందించారు. అమరావతి ప్రాంత అభివృద్ధికి ఈ రోడ్డు కీలకంగా మారుతుందని, దానికి ఆనుకొని ఉన్న రోడ్లను కూడా అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. ఈ నిర్మాణం కోసం దాదాపు రూ.150 కోట్లు అవుతుందని అంచనా. వీలైనంత త్వరగా దీన్ని పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. హ్యాపీనెస్ట్ ప్రాజెక్ట్‌ను త్వరగా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.

విశాఖ సముద్రతీరంలో13.59 ఎకరాల్లో ప్రాజెక్ట్ ప్రతిపాదనలపై చర్చించారు. గతంలో ఇదే భూమిని లూలూ గ్రూప్‌కు కారుచౌకగా 33 ఏళ్ల లీజ్‌కు గతప్రభుత్వం కట్టబెట్టింది. ప్రభుత్వానికి అధిక ఆదాయం వచ్చేలా, విశాఖకు తలమానికంగా రూపుదిద్దేలా పలు ప్రతిపాదనలపై సీఎం సమీక్షించారు. ఎన్‌బీసీసీ, ఏపీఐఐసీ కమర్షియల్ ప్లాజా, రెసిడెన్షియల్ కాంప్లెక్స్ నిర్మాణాల వల్ల కనీసం ప్రభుత్వానికి రూ.1450 కోట్ల నికర ఆదాయం వస్తుందని ఎన్‌బీసీసీ తెలిపింది.

### బ్యాంకుల ప్రైవేటీకరణకు

## ఆర్‌బీఐతో పనిచేస్తాం

### ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



దిల్లీ: కేంద్ర బడ్జెట్‌లో ప్రతిపాదించిన బ్యాంకుల ప్రైవేటీకరణ ప్రణాళికను అమలుపరిచేందుకు ఆర్‌బీఐతో కలిసి పనిచేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ప్రైవేటీకరణకు సంబంధించిన వివరాలు సిద్ధమవుతున్నాయని, త్వరలోనే ప్రకటిస్తామని ఆమె పేర్కొన్నారు. ముంబయిలో విలేకరులతో మాట్లాడిన సీతారామన్ బ్యాంకులను అప్పగించే వ్యక్తుల వివరాలు తెలియజేసేందుకు నిరాకరించారు. బ్యాంకుల నిరర్థక ఆస్తుల బదిలీకి ఏర్పాటు చేయబోయే నేషనల్ అస్సెట్ రీ కన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఎన్‌ఏఆర్‌సీ)కి ప్రభుత్వం తరఫున కొంతమేర హామీ

తరువాయి 2లో..

## పంచాయతీ ఎన్నికల్లో 'నోటా'

### పంచాయతీరాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది



అమరావతి: రేపు జరగనున్న తొలి విడత పంచా యతీ ఎన్నికల పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద కొవిడ్ జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. కొవిడ్ రోగులు పోలింగ్ చివరి గంటలో ఓటు వేసేందుకు రావాలని సూచించారు. ఎన్నికల ఏర్పాట్లపై పంచాయతీరాజ్‌శాఖ కమిషనర్ గిరిజాశంకర్‌తో కలిసి ద్వివేది మీడియాతో మాట్లాడారు.

పోలింగ్ జరిగే తీరును వెబ్‌కాస్టింగ్ ద్వారా పర్యవేక్షిస్తామని ద్వివేది చెప్పారు. ఎన్నికల్లో తొలిసారిగా నోటా ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. నోటాకు వచ్చే ఓట్లు లెక్కించబోమని ఆయన స్పష్టం చేశారు. తొలి విడతలో 12 జిల్లాల్లోని 3,249 పంచాయతీలగాను 525 చోట్ల.. 32,502 వార్డు మెంబర్లకి 12,185 చోట్ల ఏకగ్రీవమైనట్లు తెలిపారు. రేపు రాష్ట్రవ్యాప్తంగా 2,724 సర్పంచ్ స్థానాలు, 20,157 వార్డు మెంబర్ల స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఏకగ్రీవాలపై చిత్తూరు కలెక్టర్ నుంచి నివేదిక వచ్చిందని.. గుంటూరు కలెక్టర్ నుంచి ఇంకా రావాల్సి ఉందని వివరించారు. ఆ రెండు జిల్లాల్లో జరిగిన ఏకగ్రీవాలపై ఎస్‌ఈసీ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని ద్వివేది చెప్పారు.

### సభా నియమాల ఉల్లంఘనకు పాల్పడిన కనకమేడలపై

## చర్యలు తీసుకోండి

### రాజ్యసభ ఛైర్మన్‌కు ఎంపీ విజయసాయిరెడ్డి ఫిర్యాదు



న్యూఢిల్లీ : రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్ర కుమార్‌పై తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ రాజ్యసభ ఛైర్మన్ ఎం.వెంకయ్య నాయుడుకు వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి సోమవారం రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ఫిబ్రవరి 4న రాజ్యసభలో జరుగుతున్న చర్చలో మాట్లాడుతూ కనకమేడల చేసిన ప్రసంగం సభ నియమ నిబంధనలకు ఉల్లంఘన అవుతుందని అన్నారు. ఆయన తన ప్రసంగంలో చేసిన అనుచిత వ్యాఖ్యలను రాజ్యసభ రికార్డుల నుంచి తొలగించకపోవడం అత్యంత దురదృష్టకరమని తన ఫిర్యాదులో విజయసాయి రెడ్డి పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ శాసన సభ

తరువాయి 2లో..

### దేశంలో క్రమంగా

## తగ్గుతున్న మహమ్మారి

### 17 రాష్ట్రాల్లో కరోనా మరణాల్లేవ్..!



దిల్లీ: కరోనా మహమ్మారి కోరల నుంచి భారత్ నెమ్మదిగా బయటపడుతోంది. నిబంధనల తో వ్యాప్తిని కట్టడిచేయడంతో పాటు వ్యాక్సిన్లు కూడా అందుబాటులోకి రావడంతో గత కొంతకాలంగా రోజువారీ కేసులు, మరణాలు తగ్గుముఖం పట్టాయి. గత 10 రోజులుగా దేశవ్యాప్తంగా మరణాలు 150కి దిగువనే ఉండగా.. గడిచిన 24 గంటల్లో 17 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఒక్క కొవిడ్ మరణం కూడా నమోదుకాకపోవడం ఊరట నిస్తోంది.

అండమాన్ నికోబార్, డామన్ డయ్యు, దాద్రానగర్ హవేలీ, అరుణాచల్‌ప్రదేశ్, త్రిపుర, మిజోరం, నాగాలండ్, లక్షద్వీప్, లద్దాఖ్, సిక్కిం, రాజస్థాన్, మేఘాలయ, మధ్యప్రదేశ్, జమ్మూకశ్మీర్, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి సోమవారం ఉదయం 8 గంటల వరకు 24 గంటల్లో కరోనా మరణాలు లేవని కేంద్ర ఆరోగ్యశాఖ సోమవారం ప్రకటించింది.

గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 11,831 కొత్త కేసులు బయటపడగా.. 11,904 మంది వైరస్ నుంచి కోలుకున్నారు. ఇక కరోనా కారణంగా మరో 84 మంది నిన్న ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 1,48,606 కరోనా యాక్టివ్ కేసులుండగా.. ఇందులో 70శాతం కేవలం కేరళ,

తరువాయి 2లో..

### పోలవరం నిధుల విషయంలో

## ఎలాంటి సమస్య లేదు

### కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్



ఢిల్లీ : పోలవరం ప్రాజెక్టుకు నిధుల విషయంలో ఎలాంటి సమస్య లేదని కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు. ఆర్థిక శాఖ క్యాబినెట్ నోట్‌లో 2013-14 ధరల ప్రకారమే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేయాలనే నిర్ణయం జరిగిందన్నారు. పోలవరం నిధులపై రాజ్యసభలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి కేంద్రాన్ని ప్రశ్నించారు. 2022 కల్లా ప్రాజెక్టును పూర్తి చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి భావిస్తున్నారని విజయసాయిరెడ్డి తెలిపారు. నిధుల విడుదలలో ఆలస్యం వల్ల ప్రాజెక్టు పనులపై ప్రభావం పడుతోందన్నారు. పోలవరం ప్రాజెక్టు కోసం ప్రత్యేక రివాల్వింగ్ ఫండ్ ఏర్పాటు చేయాలని కోరారు. నిధుల విడుదలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

ఎంపీ ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానమిస్తూ.. రివైజ్డ్ కాస్ట్ కమిటీ 2017 లెక్కల ప్రకారం అంచనాలను తయారు చేసిందన్నారు. దీనిని పరిశీలించి క్యాబినెట్ నిర్ణయానికి పంపుతామని తెలియజేశారు. క్యాబినెట్ నిర్ణయం ప్రకారం సవరించిన అంచనాలపై ముందుకు వెళ్తామని, నిధులు విడుదల విషయంలో ఎలాంటి సమస్య లేదని పేర్కొన్నారు. ప్రాజెక్టు రియింబర్స్‌మెంట్ పద్ధతిలో పూర్తి

తరువాయి 2లో..

## ఉత్తరాఖండ్ విలయం



### 203 మంది గల్లంతు!

### ముఖ్యమంత్రి రావత్ వెల్లడి

దేహ్రాదూన్: ఉత్తరాఖండ్‌లో సంభవించిన జలవిలయంలో మరణించిన వారిసంఖ్య 18కి పెరగగా.. ఈ ఘటనలో మొత్తం 203 మంది గల్లంతైనట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ధౌలీగంగా నదికి వరదలు రావడంతో భారీనష్టం సంభవించిన సంగతి తెలిసిందే. దీనిపై స్పందించిన ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి త్రివేంద్ర సింగ్ రావత్, ఇప్పటివరకు 11మృతదేహాలను వెలికి తీశామని తెలిపారు. మిగిలిన వారికోసం ముమ్మర గాలింపు, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఘటనలో రుషిగంగ ప్రాజెక్టు పూర్తిగా కొట్టుకుపోవడంతోపాటు రేణి నుంచి 5కి.మీ దూరంలో ఉన్న మరో ప్రాజెక్టు నిర్మాణం కూడా పూర్తిగా దెబ్బతిందని ఉత్తరాఖండ్ సీఎం వెల్లడించారు. ఈ సంస్థలో దాదాపు 25 మంది కార్మికులు పనిచేస్తున్నట్లు పేర్కొన్న రావత్, వారి ఆచూకీపై ఇప్పటివరకు ఎలాంటి సమాచారం లేదని తెలిపారు.

**ఇస్రో, డీఆర్‌డీవో సాయంతో కారణాల అన్వేషణ**

ఈ ఘోర విపత్తుకు పూర్తి కారణాలను అన్వేషిస్తామని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి త్రివేంద్రసింగ్ రావత్ అన్నారు. అందుకోసం ఇస్రో, డీఆర్‌డీవో సాయం తీసుకుంటామని పేర్కొన్నారు. ఇప్పటికే డీఆర్‌డీవో బృందం కారణాలను అన్వేషిస్తోందని, ఇస్రో సాయాన్ని కూడా కోరామని చెప్పారు. కారణాలు పూర్తిగా తెలిశాక భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగ్గకుండా ప్రణాళికలు రూపొందిస్తామన్నారు.

**గాలింపు ముమ్మరం..**

ఉత్తరాఖండ్ చమోలీ జిల్లా జోషిమఠ్ సమీపంలో చోటుచేసుకున్న జలవిలయం దుర్ఘటనలో గల్లంతైన వారికోసం భారీ ఆపరేషన్

తరువాయి 2లో..



## అచ్చెన్నాయుడుకు బెయిల్ మంజూరు

సోంపేట: ఏపీ తెదేపా అధ్యక్షుడు, మాజీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు బెయిల్ మంజూరైంది. రూ.50వేల పూచీకత్తుతో శ్రీకాకుళం జిల్లా సోంపేట అదనపు జిల్లా కోర్టు బెయిల్ మంజూరు చేసింది. పంచాయతీ ఎన్నికల నేపథ్యలో ఇటీవల అచ్చెన్నాయుడు స్వగ్రామం నిమ్మాడలో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. వైకాపా, తెదేపా వర్గాల మధ్య జరిగిన ఘటనల ఈ నేపథ్యంలో అచ్చెన్నాయుడు సహా 22 మందిని పోలీసులు అరెస్ట్ చేసి వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

అనంతరం అచ్చెన్నాయుడుని కోటబొమ్మాళి సెషన్స్ కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం ఈనెల 15 వరకు రిమాండ్ విధించింది. దీంతో అచ్చెన్నను శ్రీకాకుళం సమీపంలోని

తరువాయి 2లో..




## పిరమిడ్ ధ్యాన సంస్థకు వన్డర్ బుక్ అఫ్ రికార్డు మరియు భారత్ బుక్ అఫ్ రికార్డు లో చోటు

*ధ్రువీకరణ పత్రాన్ని పత్రీజీ కి అందచేసిన ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ వీరుమామ*



విశాఖపట్నం : ముప్పయి ఏళ్లగా అహింస కోసం, ధ్యాన తో కలిగే ఉపయోగాలకోసం సుమారు నాలుగు కోట్లమందిని ప్రభావితం చేసినందుకు గాను, పత్రీజీ గారికి ఈ రికార్డులు ఇవ్వడం జరిగిందని, వండర్ బుక్ అఫ్ రికార్డ్స్ ఆంధ్ర ప్రదేశ్ అధికార ప్రతినిధి వీరుమామ తెలిపారు. మన భారతీయ సంస్కృతిని పలు దేశాలకు విస్తరింపే చేసే మంచి కార్యక్రమాలు మరిన్ని జరపాలని పత్రీజీకి సూచించారు.

ఈ కార్యక్రమంలో...

ఆధ్యాత్మిక వేత్త మరియు విద్యావేత్త సుధాకర్ గౌడ్, మిస్ యూఎస్ఏ అంబాసిడర్ ఇప్సిత పాటి, మరియు వేలమంది పత్రీజీ అభిమానులు పాల్గొన్నారు.

## రహదారి నిబంధనలు పాటించాల్సిందే



కంచరపాలె : రహదారిపై రాకపోకలు సాగిస్తున్న వాహన దారులు తప్పగా రహదారి నిబందనలు పాటించాల్సిందే నని కంచరపాలెం ట్రాఫిక్ ఎస్ .ఐ శ్రీనివాస్ స్పష్టం చేసారు. ఈమేరకు నగర కమిషనర్ అదేశాల మేరకు ( సురక్షిత) ప్రయాణం అనే నినాదంతో ఊర్వశీ కూడలి , కంచరపాలెం ప్రధాన రహదారి వద్ద సోమవారం పలువురు వాహన దారులకు ట్రాఫీక్ నిబందనలపై అవగహన కల్పించారు ముఖ్యంగా ఆటో డ్రైవర్లు తమ ఆటో లలో పరిమితికి మించి ప్రయాణికులను అనుమతించరాదని సూచించారు . రహదారులపై అతి వేగం ప్రమాదకరమన్న ఆయన తమ తనిఖీలలో అటువంటి వారిని గుర్తిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు విధిగా రహదారి నిబందనలు పాటిస్తూ ట్రాఫీక్ పోలీసు లకు సహకరించాలని విజ్ఞ్యప్తి చేసారు .

## డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్నినిర్వహించిన జివిఎంసి అదనపు కమిషనర్ ఆషా జ్యోతి



విశాఖపట్నం :- జి.వి.ఎం.సి. ప్రధాన కార్యాలయం సమావేశపు మందిరం నుండి డయల్ యువర్ కమిషనర్ ప్రోగ్రామును అదనపు కమిషనర్ ఆషాజ్యోతి టోల్ ఫ్రీ నం.1800- 4250-0009 ద్వారా ఉదయం 10.00 గం. నుండి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా ప్రజలనుండి విజ్ఞప్తులు స్వీకరించారు. ఇందులో మొదటవ జోనుకు 02, రెండవ జోనుకు 03, మూడవ జోనుకు 02, నాల్గవ జోనుకు 06, అయిదవ జోనుకు 02, ఆరవ జోనుకు 04, పి.డి.(యు.సి.డి) విభాగమునకు 01, మొత్తము 20 ఫిర్యాదులు ఫోను ద్వారా స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదులను కమీషనర్ డా. జి. సృజన ప్రధాన కార్యాలయ విభాగపు ఉన్నతాధికారులకు, జోనల్ కమిషనర్లకు పంపుతూ, స్వీకరించిన ఫిర్యాదులు 03 రోజులలో పరిష్కరించేందుకుగాను తగు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. అలాగే స్పందన, ఇ.ఆర్.పి., ఎం.ఎ.యు.డి. మొదలగు మోడ్యుల్స్ ద్వారా స్వీకరించిన దరఖాస్తులను కూడా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, బియాండ్ ఎస్.ఎల్.ఏ. దాటకుండా చూడాలని ఉన్నతాదికార్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు రమణి, సన్యాసి రావు, ప్రధాన ఇంజనీర్ ఎం. వెంకటేశ్వరరావు, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ ఎం. మంగపతి రావు, జె.డి. (అమృత్) విజయ భారతి, చీఫ్ సిటీ ప్లానర్ విద్యుల్లత, చీఫ్ మెడికల్ ఆఫీసర్ కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, ఏ.డి.హెచ్. ఎం.దామోదర రావు, డి.సి.(రెవెన్యూ) ఎ. రమేష్ కుమార్, ఎఫ్.ఎ %ఝుఎజూ%బీ ఏ.ఓ. మల్లికాంబ, డి.పి.ఓ. చంద్రిక, మెకానికల్ విభాగపు పర్యవేక్షక ఇంజినీర్ శ్యాంసన్ రాజు, కార్యనిర్వాహక ఇంజనీరు చిరంజీవి తదితర అధికారులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రశాంతం

శ్రీకాకుళం : గ్రామ పంచాయతీ ఎన్నికలకు మంగళ వారం జరగనున్న మొదటి విడత పోలింగుకు ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రశాంతంగా జరిగింది. మొదటి విడత ఎన్నికలు జరనున్న ఎల్.ఎన్.పేట, లావేరు, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, టెక్కలి, నందిగాం, కొత్తూరు, హిరమండలం, పాతపట్నం, మెళియాపుట్టి మండలాల ప్రధాన కేంద్రాలలో మండల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని సోమ వారం ఉదయం నుండి ప్రారంభించారు. విధులకు హాజరు కావలసిన మండలాలకు పోలింగు సిబ్బంది చేరుటకు సోమవారం ఉదయం 5 గంటల నుండి ఆర్.టి.సి వివిధ ప్రాంతాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. జిల్లా కలెక్టర్ జె నివాస్, జాయింట్ కలెక్టర్లు సుమిత్ కుమార్, డా.కె.శ్రీనివాసులు, సహాయ కలెక్టర్ ఎం.నవీన్ ఇతర అధికారులు సామగ్రి పంపిణీని వ్యక్తిగతంగా పర్యవేక్షించారు. అన్న మండలాల్లో పంపిణీ కార్యక్రమం సజావుగా, సక్రమంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నివాస్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరుగుటకు అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. ప్రజలు తమ ఓటు హక్కును విని యోగించుకోవాలని ఆయన కోరారు. ఏకగ్రీవాలు మినహాయించగా 282 గ్రామ పంచాయతీ లలో పోలింగు జరుగుతుందని ఆయన చెప్పారు. మద్యం దుకాణాలను కౌంటింగు ప్రక్రియ పూర్తి అయ్యే వరకు మూసి వేస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. అభ్యర్థులు ప్రచార కార్యక్రమాలను 44 గంటలు ముందుగా నిలిపివేయాలని పేర్కొన్నారు. పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి డా.కరుణాకర రావు తదితరులు పాల్గొన్నారు.

### నియోజకవర్గంలో నాలుగు పంచాయతీలు ఏకగ్రీవం

**సర్పంచ్ లను సన్మానించిన నర్సీపట్నం ఎమ్మెల్యే గణేష్**



నర్సీపట్నం : నియోజకవర్గంలో గొలుగొండ మండలంలోని పప్పు శెట్టిపాలెం చెన్నయ్యపాలెం, కంతారం, మాకవరపాలెం మండలం లోని నారాయణ రాజు పేట గ్రామాలు ఏకగ్రీవంగా మహిళా సర్పంచ్ లను ఎన్నుకోవడం జరిగిందని నర్సీపట్నం శాసనసభ్యులు ఉమాశంకర్ గణేష్ వెల్లడించారు. ఈ మేరకు ఇప్పటికే గెలుపొందిన అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిబంధనల గురించి ఎన్నిక ధ్రువీకరించి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారికి నర్సీపట్నం ఎమ్మెల్యే ఘన సన్మానం ని పార్టీ కార్యాలయంలో చేశారు. పప్పు శెట్టి పాలెం నుండి మాకిరెడ్డి విజయలక్ష్మి చిన్నయ్య పాలెం నుండి సింగంపల్లి రాజేశ్వరి,కంతారం నుండి బిడిజాన.రాజేశ్వరి ,నారాయణ రాజు పేట నుండి పీలా వరలక్ష్మి లను ఎన్నుకోవడం జరిగింది.

## నేడు పంచాయతీ ఎన్నికలు

శ్రీకాకుళం : జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. సోమ వారం ఎన్నికల సామగ్రి పంపిణీ కార్యక్రమం ఎన్నికలు జరుగుతున్న 10 మండలాల ప్రధాన కేంద్రాలలో సాఫీగా సాగింది. జిల్లా కలెక్టర్ జె నివాస్, జాయింట్ కలెక్టర్లు సుమిత్ కుమార్, డా.కె.శ్రీనివాసులు ఇతర అధికారులు సామగ్రి పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. పోలింగు ఉదయం 6.30 గంటల నుండి మధ్యాహ్నం 3.30 గంటల వరకు సాగుతుంది. అనంతరం సాయంత్రం 4 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుంది. జిల్లాలో మొదటి విడత ఎన్నికల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఎన్నికలు జరుగుతున్న మండలాలు 10. ఎల్.ఎన్.పేట, లావేరు, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, టెక్కలి, నందిగాం, కొత్తూరు, హిరమండలం, పాతపట్నం, మెళియాపుట్టి ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేసిన పంచాయతీలు 321. పోటీలో ఉన్న పంచాయతీలు 282. సర్పంచ్ పదవికి పోటీలో ఉన్న అభ్యర్థులు ఏకగ్రీవాలు 39 - ఏకగ్రీవాలు జరిగిన పంచాయతీలు మండలాల వారీగా -కొత్తూరు 8, మెళియాపుట్టి 5, లావేరు 2, పాతపట్నం 5, ఎల్.ఎన్.పేట 1, నందిగాం 6, టెక్కలి 2, కోటబొమ్మాళి 1, సంతబొమ్మాళి 3, హిరమండలం 6. ఎన్నికలకు నోటిఫికేషన్ చేసిన వార్డులు 2920. పోటీలో ఉన్న వార్డులు 1666. పోటీలో ఉన్న అభ్యర్థులు 3,569.

మొదటి పేజీ తరువాయి

## సభా నియమాల ఉల్లంఘనకు పాల్పడిన కనకమేడలపై చర్యలు తీసుకోండి

కార్యకలాపాల గురించి, అత్యున్నత స్థానాలలో ఉన్న వ్యక్తుల గురించి కనకమేడల చేసిన వ్యాఖ్యలు అత్యంత హానికరమైనవి. సభలో చర్చ జరిగే అంశం నుంచి పక్కకు మళ్ళుతూ ఆంధ్రప్రదేశ్‌లో శాసన వ్యవస్థల కార్యకలాపాలపైన, వ్యక్తులపైన కనకమేడల చేసిన అసహ్యామైన వ్యాఖ్యలు రాజ్యసభ రూల్ 238 (3), రూల్ 238 (5) ఉల్లంఘన అవుతుందని విజయసాయి రెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

తెలుగుదేశం పార్టీ అనుసరిస్తున్న విద్వేషపూరిత రాజకీయాలలో భాగంగానే కనకమేడల ప్రసంగాన్ని పరిశీలించాల్సి ఉంటుందని అన్నారు. ఇటీవల తెలుదేశం పార్టీకి చెందిన ఎంపీలు కేంద్ర హెూం మంత్రిని కలిసి రాష్ట్రంలో మత సంఘర్షణలు జరుగుతున్నాయని ఇందుకు సాక్ష్యంగా 2016-17 మధ్య నాటి ఒక వీడియో క్లిప్‌ను ఆయనకు చూపుతూ కేంద్ర ప్రభుత్వాన్ని పక్కదోవ పట్టించే ప్రయత్నం చేశారని అన్నారు. పాస్టర్ ప్రవీణ్ చక్రవర్తికి చెందిన ఆయన వీడియో క్లిప్ వాస్తవానికి 2016-17 మధ్య నాటిది. అప్పటికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అన్న వాస్తవాన్ని టీడీపీ ఎంపీలు హెూం మంత్రి వద్ద దాచిపెట్టారని తెలిపారు.

## ఉత్తరాఖండ్ విలయం:

కొనసాగుతోంది. అటు తపోవన్ డ్యామ్ దగ్గర ఉన్న సొరంగంలో ఐటీబీపీ జవాన్లు గాలింపు చేపట్టారు. సొరంగ మార్గంలో పేరుకుపోయిన బురదను తొలగించడంతోపాటు గల్లంతైన వారికోసం ఐటీబీపీ, ఎన్‌డీఆర్ఎఫ్, రాష్ట్ర విపత్తు సిబ్బంది, భారత ఆర్మీ జవాన్లు కృషి చేస్తున్నారు. జలవిద్యుత్‌కేంద్రం వద్దగల సొరంగంలో దాదాపు 200 మీటర్ల వరకు వెళ్లగలిగిన జవాన్లు, జాగిలాల సహాయంతో గల్లంతైన వారి ఆచూకీ గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఈ సాయంత్రంలోపు సొరంగంలోని బురదను పూర్తిగా తొలగించే అవకాశం ఉందని, అనంతరం సొరంగంలోకి మరిన్ని బలగాలు వెళ్లే ఆస్కారం ఉందని ఉత్తరాఖండ్ డీజీపీ అశోక్ కుమార్ వెల్లడించారు. ఈ ఘటనలో గల్లంతైన వారు ఉత్తర్‌ప్రదేశ్, బిహార్‌రాష్ట్రాలకు చెందిన వారుగా అంచనా వేస్తున్నామని తెలిపారు.

## దేశంలో క్రమంగా తగ్గుతున్న మహమ్మారి

మహారాష్ట్రల్లోనే ఉన్నట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. రోజువారీ కొత్త కేసులు అత్యధికంగా కేరళలో నమోదవుతున్నాయి. గత 24 గంటల్లో ఆ రాష్ట్రంలో 6,075 కేసులు బయటపడగా.. ఆ తర్వాత మహారాష్ట్రలో 2,673, కర్ణాటకలో 487 కొత్త కేసులు వెలుగుచూసినట్లు తెలిపింది. రోజువారీ మరణాలు మహారాష్ట్రలో అత్యధికంగా ఉన్నాయి. నిన్న అక్కడ 30 మంది కరోనాతో మరణించగా.. కేరళలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు.

దేశంలో వ్యాక్సినేషన్ ప్రక్రియ నిరాటంకంగా సాగుతోందని కేంద్ర ఆరోగ్యశాఖ తెలిపింది. సోమవారం ఉదయం 8 గంటల నాటికి 58,12,362 మంది టీకా తీసుకున్నట్లు ఆరోగ్యశాఖ పేర్కొంది.

## పోలవరం నిధుల విషయంలో ఎలాంటి సమస్య లేదు

చేయాలని నిర్ణయించామని వెల్లడించారు. ఆర్అండ్ఆర్ విషయాల్లో రాష్ట్ర ప్రభుత్వం మరింత వేగం పెంచాలని పేర్కొన్న మంత్రి దీనిని బట్టి ప్రాజెక్టు పూర్తి చేయడం అనేది ఆధారపడి ఉంటుందన్నారు. మరో మూడు నెలల్లో స్పిల్వే పనులు పూర్తవుతాయని, కాపర్ డ్యాం తయారైన తర్వాత 41 మీటర్ లెవల్‌లో నీళ్లను నిల్వ చేస్తామని అన్నారు.

లక్ష ఎకరాల భూమి పోలవరం ప్రాజెక్టులో మునిగిపోతుందని, 41 మీటర్ల లెవల్‌లో నీళ్ళు నిల్వ చేసినప్పుడు నిర్వాసితులు అయ్యే వారికి తొలి విడతలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇస్తున్నామన్నారు. 35 శాతం మంది ప్రజలను అక్కడి నుంచి వేరేచోటికి తరలించామని, మిగిలిన వారికి సంబంధించినటువంటి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.పోలవరం ప్రాజెక్టుకు 10848 కోట్లు చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు ధన్యవాదాలు తెలిపారు. పోలవరం ప్రాజెక్టుతో ఎంత భూమి మునిగిపోతుందని తెలపాలని కాంగ్రెస్ ఎంపీ దిగ్విజయ్ సింగ్ అడిగారు. ఎంతమంది మంది నిర్వాసితులయ్యారో, ఎంతమందికి సెటిల్మెంట్ చేశారో చెప్పాలన్నారు.

## బ్యాంకుల ప్రైవేటీకరణకు ఆర్‌బీఐతో పనిచేస్తాం

ఉంటుందని తెలిపారు. బ్యాంకుల పనితీరు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందన్న ఆమె అగ్రికల్చరల్ ఇన్‌ఫ్రా సెస్ ద్వారా కేంద్రానికి రూ.30 వేల కోట్లు సమకూరే అవకాశం ఉందన్నారు. పెట్రో ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గిస్తే ఆమేరకు రాష్ట్రాలు పన్నులు పెంచుకొని ఆదాయాన్ని సంపాదించుకుంటాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తగ్గించడం వల్ల రేట్లలో పెద్దగా మార్పు ఉండబోదని సీతారామన్ వ్యాఖ్యానించారు.

## అచ్చెన్నాయుడుకు బెయిల్ మంజూరు

అంపోలులో ఉన్న జిల్లా జైలుకు తరలించారు. ఆ తర్వాత అచ్చెన్నాయుడు తరఫు న్యాయవాది సోంపేట కోర్టు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం అచ్చెన్నతో పాటు 22 మందికి రూ.50వేల చొప్పున పూచీకత్తుతో బెయిల్ మంజూరు చేసింది.

## వచ్చే జీవీఎంసీ ఎన్నికలలో విజయం సాధిద్దాం



గాజువాక: జీవీఎంసీ 66 వ వార్డు లో ముఖ్య నాయకులు కార్యకర్తలతో సోమవారం సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే జీ.వి.ఎం.సీ ఎన్నికల వైఎస్ఆర్ సీపీ గాజువాక ఇన్చార్జ్ పంచకర్ల రమేష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రేటర్ ఎన్నికల్లో బలమైన శక్తిగా వైఎస్ఆర్సిపి రానున్న జివిఎంసి ఎన్నికల్లో ప్రజల్లోకి వెళ్లి అన్ని వార్డుల్లో కైవసం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ సమిష్టిగా అభ్యర్థుల గెలుపుకు వైకాపా శ్రేణులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, 66వ వార్డు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి, ఉత్తర ఏం ఎల్ ఏ గంటా కు ఘనంగా సన్మాం



విశాఖపట్నం : హెూటల్ మేఘాలయ లో మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావుని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి సనపలపాండురంగారావు సారధ్యంలో కార్యకర్తలతో కలిసి సోమవారము ఉదయం 11 గంటలకు విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటు పరం చేసినందుకు గంటా శ్రీనివాసరావు శాసన సభ్యత్వానికి రాజీనామా చేసి తెలుగు రాష్ట్రాల్లో అన్ని యూనియన్ తో కలిసి ప్రజా ఉద్యమం చేస్తానని ఇస్తూ ఎమ్మెల్యే పదవికి రిజైన్ చేశారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు కి భారీ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అతను చిత్రపటాన్ని ఇచ్చి అభినందలు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో నగర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి సనపల పాండురంగారావు సారధ్యంలో పార్టీ సీనియర్ నాయకులు ,దాసన్న సత్యనారాయణ ,ఎల్లపు శ్రీనివాస్ రావు కోనేటి సురేష్ మల్ల శంకర్రావు, రామ్ కుమార్ , ఈ సందర్భంగా తెలుగువీర లేవరా, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఖబర్దార్ బిజెపి మోడీ డౌన్లోడ్ అని నినాదాలు చేశారు,

## ప్రతి ఒక్కరికి సంక్షేమం అందజేయలి



పూర్ణామార్కెట్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ ఆదేశాల మేరకు 14వ రోజయిన పెరికివీధి ఏరియాలో గడపగడపకు వెళ్లి అక్కడ ఉన్న ప్రజలకు సమస్యలుఅడిగి తెలుసు కుంటున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ35వ. వార్డు అధ్యక్షులు, కార్పొరేటర్ అభ్యర్థి అలుపనక నకరెడ్డి ఈయొక్క కార్యక్రమంలో వార్డు. ప్రధాన కార్యదర్శి, ఏ ఆదివిష్ణు రెడ్డి, వార్డు యూత్ ప్రెసిడెంట్, ఎస్.కె యాసీన్, దక్షిణ నియోజకవర్గం సేవాదళ్ ప్రెసిడెంట్,

సుబ్బిరెడ్డి వార్డు నాయకులు,పుష్ప, మహమ్మద్అలీ పి,రమణమ్మ, కనకమ్మ, నగేష్ అభిదా, కొత్తిమీర రాజు, కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ప్రధాని మోడీ దిష్టి బొమ్మ ను దగ్ధం చేసిన వారిపై

## చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



గాజువాక : ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దగ్దంచేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ న్యూ పోర్టు పోలీసులకు సోమవారం బీజేపి నేతలు ఫిర్యాదు చేశారు. 76వ వార్డులో వైకాపా కార్పొరేటర్ అభ్యర్థి దొడ్డి.రమణ తదితరులు 130 కోట్ల జనాభా గల భారత దేశ ప్రదాని నరేంద్ర మోదీ దిష్టి బొమ్మని తగులబెట్టడం పై ఆవేదన వ్యక్తం చేస్తూ బీజేపి గాజువాక నియోజకవర్గ కోఆర్డినేటర్ కరణంరెడ్డి.నరసింగరావు, 76వ వార్డు అధ్యక్షులు బొండా అచ్చిబాబు, 75వ వార్డు అధ్యక్షులు కిలాని ముసలయ్య, మహిళామోర్చా నాయకురాలు జిలకర్ర భువనేశ్వరి, వర్రి లలిత, బొండా శ్రీదేవి, సీనియర్ నాయకులు యల్లాజీ, విశ్వహిందూపరిషత్ నాయకులు జిలకర్ర.రమణ,64వ వార్డు ప్రదాన కార్యదర్శి పేర్ల.అప్పారావు,నాయకులు రామస్వామి తదితరులు కలసి వెల్లి న్యూపోర్టు పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పైడపునాయుడుకి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీతి అయోగ్ నిర్ణయం మేరకు కేంద్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం దేశవ్యాప్తంగా నష్టాలపాలైన కర్మాగారాలను గాడిలో పెట్టడానికి తీసుకున్న నిర్ణయం తప్ప, ఇది బీజేపి పార్టీ తీసుకున్న నిర్ణయం కాదని, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే సెంటిమెంట్ తో కూడుకున్న స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ జరగకుండా బీజేపి పెద్దలు ఈనెల 14న డిల్లీ వెల్లి కేంద్రంలో గల ఎన్ డి ఏ ప్రభుత్వ మంత్రులు, అవసరమైతే దేశ ప్రదాని మోదీ దృష్టికి తీసుకొని వెల్లి ఆపడానికి కృషి చేస్తారని చెప్పారు. ఇలాంటి దిష్టి బొమ్మల దహనం వంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



సోమవారం 55 వార్డు ధర్మా నగర్ లో జగనన్న ఉచిత రేషన్ నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి 55వ వార్డు నాయకులు ఎర్రం శ్రీనివాస రావు మరియు వార్డు సచివాలయం వాలంటరీ వాలంటరీ లు స్వరాజ్యం, దేవి మొదలగు వారు పాల్గొన్నారు. ఈ కార్య కమానికి వచ్చిన ప్రతి ఒక్క లబ్ది దారులు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని ప్రశంసలతో ప్రశంసల జల్లు కురిపించారు.

## రాజేంద్రపాలెం జనసేన అభ్యర్థి నామినేషన్



నామినేషన్ వేసేందుకు వచ్చిన జనసేన అభ్యర్థి భావన సాయిజ్యోతి

కొయ్యూరు : కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం జనసేన పార్టీ అభ్యర్థి సెగ్గె భావనసాయిజ్యోతి సోమవారం నామినేషన్ వేయడం జరిగింది. మండల పార్టీ నాయకులు సాగిన బుజ్జిబాబు, గూడెంలక్ష్మణ్ కార్యకర్తలతో కలిసి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తామంతా పవన్‌కళ్యాణ్ వెంటే ఉంటామన్నారు. రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే జనసేన పార్టీకి ఓటు వేసి పంచాయతీలో జనసేన సైనికులను గెలిపించాలని కోరారు.

## ఇండియన్ బ్యాంక్ వారి

# 'ఎర్లీ మార్నింగ్ రికవరీ డ్రైవ్' ప్రారంభం




విశాఖపట్నం : జోనల్ కార్యాలయము సిబ్బంది మరియు స్థానిక బ్రాంచ్ మేనేజర్స్ కలిసి జోనల్ మేనేజర్ శ్రీ రామ్ కుమార్ దాస్ గారి ఆధ్వర్యములో, డిప్యూటీ జోనల్ మేనేజర్ సందీప్ పట్నాయక్ పర్యవేక్షణలో మొండి బకాయిల వసూళ్ళ కార్యక్రమం "ఎర్లీ మార్నింగ్ రికవరీ డ్రైవ్" పేరిట ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమములో

జోనల్ మేనేజర్ రామ్‌కుమార్ దాస్, డిప్యూటీ జోనల్ మేనేజర్ సందీప్ పట్నాయక్, జోనల్ ఆఫీస్ రికవరీ ఛీఫ్ మేనేజర్ బి.సంతోష్ కుమార్, రికవరీ విభాగపు సిబ్బంది మరియు స్థానిక బ్రాంచీల నుండి పలువురు సిబ్బంది పాల్గొనటం జరిగింది.

ఈ కార్యక్రమము ది. 12.02.2021 వరకూ కొనసాగుతుందనీ, శ్రీకాకుళం నుంచి తూర్పు గోదావరి జిల్లా వరకూ ఉన్న అన్ని శాఖలూ వారి వారి ప్రదే శాల్లో ఈ కార్యక్రమము నిర్వహించటం జరుగుతున్నది అనీ మరియు మొదటి రోజు ఋణగ్రహీతల స్పందన మరియు వసూళ్ళు ఆశాజనకంగా ఉన్నాయనీ రామ్ కుమార్ దాస్ తెలిపారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ లో ముందు నిలవాలి ...



కంచరపాలెం : స్వచ్ఛ సర్వేక్షన్ లో విశాఖ నగరం ముందు వరుసలో నిలబెట్టే బాద్యత మనందరిపై వుందని జీవీఎంసీ జోన్ -4 కమిషనర్ పి.సింహచలం పేర్కొన్నారు. జీవీఎంసీ 51 వ వార్డు మాధవధార తదితర ప్రాంతల్లో సోమవారం ఆయన పర్యటించారు.

ఈ మేరకు స్వచ్ సర్వేక్షన్ లో భాగంగా ప్రతి ఇంటికి తిరిగి అక్కడ ఉన్న ప్రజలకు చెత్తను వేరుచేసే పద్ధతి మరియు దానివల్ల వచ్చే ప్రయోజనాల గురించి వివరించారు. అదే విధంగా నిత్యం వార్డులో పారిశుధ్య కార్మికులు చేపడుతున్న చిత్త సేకరణ గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి ఎస్.జె.వి.రెడ్డి, శానిటరీ ఇనస్పెక్టర్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వేతనం పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని వాలంటీర్లు ధర్నా



భీమునిపట్నం : జీవిఎంసి భీమిలి జోన్ గ్రామ వార్డు వాలంటీర్లు సోమవారం స్థానిక జోనల్ కార్యాలయం ముందు వేతనం పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ నిరుద్యోగులుగా ఉన్న మాకు ముఖ్యమంత్రి ఉద్యోగాలు ఇచ్చినందుకు మన స్ఫూర్తిగా ఆయన కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఆయన ఆదేశాలను అనుసరించి ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సేవకులు గా ఉండి ప్రభుత్వ పథకా లను ప్రజలకు చేరవేయడంలో ముందు ఉంటున్నామనీ,అంతేకాకుండా కరోనా సమయంలో కూడా ప్రాణాలను పణంగా పెట్టడమే కాకుండా,ఆర్థిక ఇబ్బందులు సైతం లెక్క చేయకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో ముందు ఉండడం నిజంగా గర్వంగా ఉందనీ అన్నారు. చాలీచాలని జీతాలతో కుటుంబం ను నెట్టుకొస్తున్నా మనీ ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం నుంచి విధులకు హాజరు కామనీ,ఈ విషయం పై ప్రభుత్వం స్పందించిన తరువాత విధులకు హాజరు అవనున్నట్లు తెలిపారు. అనంతరం జోనల్ కమీషనర్ గోవిందరావు కు ఈ అంశాలపై వినతిపత్రం అందజేశారు.

# టీడీపీ నుండి వైసీపీలోకి వలసలు

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అధీప్





పరవాడ : పరవాడ మండలం దలాయిపాలెం లో గల పెందుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వాడచీపురపల్లి గ్రామ పంచా యతీ ఎన్నికల్లో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గా వాడచీపురిపల్లి పంచాయతి మాజీ సర్పంచ్ సబ్బవరపు రామస్వామి కోడలు అయిన సబ్బవరపు మీనాక్షి అప్పల నాయుడు ను ఖరారు చేశారు. పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అధీప్‌రాజ్, రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు, పరవాడ జడ్పీటీసీ అభ్యర్థి పి.ఎస్ రాజు, చల్లా కనకారావు స్థానిక నాయకుల కార్యకర్తలు తో నిర్వహిచిన సమావేశంలో ఖరారు చేసారు. తదనం తరం రావాడ పంచాయతీ బొట్టవానిపాలెం గ్రామం తెలుగుదేశం పార్టీ కి చెందిన మొల్లి వెంకట్, మొల్లి అప్పారావు, కరగాని శివ, మెల్లి దేవా లు ప్రతిపక్ష టీడీపీ పార్టీ నుండి అధికార వై.సి.పి పార్టీ లో చేరారు. వీరి అందరిని పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అధీప్‌రాజ్ పార్టీ కండువా కప్పి పార్టీలో కి సాదరంగా ఆహ్వా నించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బురద రాజు, భూస అప్పలరాజు, తాతాజీ, దళాయి రాము, కోన రామారావు, బంధం నాగేష్, కావలి వాసు, పల్లా గోవింద్, సత్య, సోమునాయుడు లు పాల్గొన్నారు.

# నాగోతి శివాజీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



మధురవాడ : విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తు విశాఖ జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు సోమవారం ఉదయం భీమిలి నియోజకవర్గ పరిధిలోని మధురవడా లో నాగోతి శివాజీ (భీమిలీ సోషల్ మీడియా ఇంచార్జ్) ఆధ్వర్యంలో మహిళా అధ్యక్షురాలు లోడగల. భవాని పసుపు జెండా ఊపి బైక్ ర్యాలీ నిర్వ హించారు. ర్యాలీగా జివిఎంసి వద్ద గల గాంధీ విగ్రహం వరకు వెళ్ళడమైనది. ఈ కార్య క్రమంలో వాంబే కోలని, నియోజకవర్గ నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 10న రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లకు

# విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన సత్కారం

### జిల్లా అధ్యక్షుడు ఒమ్మి సన్యాసిరావు



విశాఖపట్నం : యాదవ కులస్తుల అభ్యున్నతి కోసం కార్పొషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కి తమ కులస్తులందరు రుణపడి ఉంటారని యాదవ వెల్ఫేర్ డవలప్మెంట్ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ గుంటుబోయిన రవికుమార్ యాదవ్ అన్నారు.నగరంలో విజేఫ్ ప్రెస్ క్లబ్ లో విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో పాల్గొని అయన మాట్లాడారు.వెనకబడిన కులాల సంక్షేమమే ధ్యేయంగా జగన్ పాలన కొనసాగుతుందన్నారు.అందులో భాగంగానే యాదవ కోర్పరేషన్ ఏర్పాటు చేసారని కొనియాడారు.ఈ సందర్భంగా నగరంలో సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 10న ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ సభ నిర్వహిస్తున్నామన్నారు.యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు ఒమ్మి సన్యాసిరావు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కోర్పరేషన్ చైర్మన్ హరీష్ యాదవ్ తో పాటు 13జిల్లాలకు సంబంధించిన రాష్ట్ర డైరె క్టర్లకు తమ సంఘం ఆధ్వ ర్యంలో ఘనంగా సత్కరిస్తున్నామన్నరు.ఈ కార్యక్రమం ఈ నెల 10న బీచ్ రోడ్ ఏయూ కన్వెన్షన్ హాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి, రాష్ట్ర మంత్రి అవంతి శ్రీనివాస్, ఎంపీ ఎం.వి.వి.సత్యన్నారాయణ తో పాటు ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు.పార్టీలకు అతీతంగా జరిగే ఈ కార్యక్రమంలో యదవులందరు పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. సమావేశం లో సంఘం జిల్లా కార్యదర్శి మొల్లి అప్పారావు,వర్కింగ్ ప్రెసిడెంట్ గువ్వల చంద్రశేఖర్, యాదవ యువత అధ్యక్షుడు పల్లా దుర్గారావు, వెంకటరమణ,తుళ్ళి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పూర్ణానంద సమాజం నూతన కార్యవర్గం ఎన్నిక



విశాఖపట్నం : మహా నగర విశాఖ వైశాఖి జల ఉద్యానవనం ఎదురుగా గల శ్రీ పూర్ణానంద సమాజమునకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యవర్గం 2021 నుండి 2024 వరకు కొనసాగుతుంది. ఈ కార్యవర్గానికి గౌరవ అధ్యక్షులుగా బి.అప్పారావు అధ్యక్షులుగా సిహెచ్.విశ్వేశ్వరరావు ఉపాధ్య క్షులుగా ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం.వి. రాజశేఖర్, పి.సత్యనారాయణ కార్యదర్శిగా ఎస్ సీతాపతి రావు సంయుక్త కార్యదర్శిగా కె.వి.శాస్త్రి కోశాధికారిగా పి.రత్నాజీరావు సంయుక్త కోశాధికారిగా పి.వి సత్యనారాయణ మరియు శ్రీ పూర్ణానంద సమాజం అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గా ఎస్ వాసుదేవరావులు ఎన్నిక కాగా కార్యవర్గ సభ్యులను వీరితో పాటు మరికొంత మందిని వివిధ సేవా విభాగాలకు సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

శ్రీ రామనామ ప్రచార వైభ వానికి విశేషంగా కృషి చేస్తున్న ఈ సంస్థ నూతన కార్యవర్గం ద్వారా భవిష్యత్తులో మరిన్ని ఆధ్యా త్మిక ఉత్సవాలను సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలియ జేస్తున్నాము.

# విజయభాను సంపాదకీయం

## ఉద్యమ తీర్మానమే రాజ్యాంగ పాఠం..

విద్య కావాలి, విద్యే కావాలి, విద్య మాత్రమే కావాలి! యూరోపులోని అనేక నగరాలలో పర్యటించి, అక్కడ పేద ప్రజలకు కూడా ఉన్నటువంటి విద్య, సౌకర్యాలను పరిశీలించి, మన దేశ ప్రజల స్థితి మనస్సులో మెదలి నేను కన్నీరు కార్చేవాడను. తేడా ఎందువల్ల వచ్చింది అని ప్రశ్నించుకుంటే, విద్య వల్ల అన్న సమాధానం నాకు తోచింది. - పీవీ నరసింహారావు

భారత రాజ్యాంగ విలువలకు క్విట్ ఉద్యమ తీర్మానమే ప్రాతిపదిక అని ప్రధాని పీవీ నరసింహారావు విపులీకరించారు. క్విట్ ఇండియా ఉద్యమ స్వర్ణోత్సవాల సందర్భంగా 1992 ఆగస్టు పదవ తేదీన ప్రధాని పీవీ బొంబాయిలో ప్రసంగిస్తూ- నాటి ఉద్యమ నేపథ్యాన్ని వివరించారు. గాంధీజీ ఉద్యమాన్ని నిర్వహించిన క్రమాన్ని, బ్రిటిష్ వారు మన దేశాన్ని విడిచి పెట్టక తప్పని పరిస్థితి ఎలా వచ్చిందీ పీవీ తన ప్రసంగంలో స్పష్టంగా వెల్లడించారు. విద్యార్థులు క్విట్ ఇండియా ఉద్యమ తీర్మానాన్ని తప్పకుండా చదవాలని కూడా ఆయన సూచించారు.

క్విట్ ఇండియా ఉద్యమం ఒకేసారి ఉవ్వెత్తున రాలేదు. సుదీర్ఘ చరిత్ర ఉన్నది. సహాయ నిరాకరణోద్యమం, భంగమైన వాగ్దానాలు, కల్లలైన కలలు, బ్రిటిష్ ప్రభుత్వంపై భారతీయుల అనుమానాలు అన్ని కలిసి ఈ ఉద్యమానికి పునాది వేశాయి.

1914 మొదటి ప్రపంచ యుద్ధ కాలంలోనే బ్రిటిష్ వారి పట్ల భారతీయుల్లో అసంతృప్తి మొదలైంది. యుద్ధ ప్రయత్నాలకు తాము మనస్ఫూర్తిగా మద్దతిస్తామని కాంగ్రెస్ నాయకులు స్వయంగా ప్రకటించారు. ఇది షరతులు పెట్టడానికి తగిన సమయం కాదని, గాంధీజీ ప్రతి ఒక్కరిని ఒప్పించారు. బ్రిటిష్ ప్రభుత్వానికి బేషరతుగా సహకరించాలని కోరారు. దీంతో మొదటి ప్రపంచయుద్ధంలో 10 లక్షల మంది భారతీయ సైనికులు పాల్గొన్నారు. కనీసం 37 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి యుద్ధం చేస్తున్నామని బ్రిటిష్ వారు చెప్తున్నందువల్ల యుద్ధం ముగిసిన వెంటనే మనకు స్వాతంత్ర్యం ఇవ్వవలసింది. ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని గాంధీ ఉద్యమించారు. రెండవ ప్రపంచయుద్ధం వస్తుందని బ్రిటిష్ వారు ఊహించి ఉండరు. కానీ, 22 ఏండ్ల తర్వాత రానే వచ్చింది. యుద్ధం ముగిసిన తర్వాత స్వాతంత్ర్యం ఇస్తామని ఈసారి బ్రిటిష్‌వారు అనలేదు. పైగా నిర్వీర్యమవుతున్న బ్రిటిష్ సామ్రాజ్యానికి నాయకుడిగా ఉండదల్చుకోలేదని ప్రధాని చర్చిల్ అన్నారు. ఏదో ఒక్కటి చేయాలని భారతీయులు భావించసాగారు. బ్రిటిష్ గవర్నమెంట్‌ను నమ్మకూడదని భావించారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమ నేపథ్యం ఇది.

మహాత్మా గాంధీ బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఒప్పించడానికి చాలా ప్రయత్నించారు. మీరు ఏ విలువల కోసం పోరాడుతున్నారో అందుకు ఒక బానిస రాజ్యం సహకరించలేదని ఆయన స్పష్టం చేశారు. మాకు స్వాతంత్ర్యం ఇచ్చినట్టయితే మీ సైన్యం మా దేశంలో ఉండవచ్చు. మేం అన్నివిధాలా సహకరిస్తాం. కానీ, పోస్ట్ డేటెడ్ చెక్కులు మాత్రం స్వీకరించం అని గాంధీజీ తెలిపారు. బ్రిటిష్ ప్రభుత్వం నాయకులందరినీ అరెస్టు చేసింది. ప్రభుత్వం అందరిని అరెస్టు చేయవచ్చునని గాంధీజీ ముందే దేశ ప్రజలను హెచ్చరించారు. నేను అప్పుడు నాగ్‌పూర్‌లో చదువుకుంటున్నాను. నాయకులు ఎప్పుడు అరెస్టు అవుతారు, ఆ తర్వాత రాజకీయ పరిణామాలు ఎలా ఉంటాయనేది రోజూ చర్చించుకునేవారం. తాము అరెస్టయిన తర్వాత ప్రజలతో సంబంధాలు పెట్టుకోలేమని ప్రతి ఒక్కరు తామే ఉద్యమ నాయకులుగా భావించుకోవాలని గాంధీజీ ముందే తెలిపారు. అందువల్ల కేంద్రీయ కార్యాచరణ లేకుండానే గ్రామాలలో పట్టణాలలో ప్రజలు తమకు తామే ఉద్యమించారు. ఇలా కొన్ని నెలలు సాగింది. నాయకులను అరెస్టులు చేసినా ఉద్యమం నడిచింది. ఉద్యమాన్ని అణచివేసినా ఎక్కువ కాలం దేశాన్ని పాలించలేమని బ్రిటిష్‌వారికి అర్థమైంది. ఇక స్వాతంత్ర్యం ఇవ్వాలనే నిర్ణయానికి బ్రిటిష్ ప్రభుత్వం వచ్చింది.

1942 నాటి క్విట్ ఇండియా ఉద్యమ తీర్మానాన్ని విద్యార్థులందరూ బట్టీ కొట్టాలి. అది దేశ స్వాతంత్ర్యం గురించి మాత్రమే చెప్పలేదు. భారతదేశ స్వాతంత్ర్యం ఇతర వలసల విముక్తికి కూడా దారితీస్తుందని ప్రకటించింది. స్వప్రయోజనం కోసం పోరాడటం లేదని మాకో దృక్కోణం, స్వప్నం ఉందని, దేశంలో, ప్రపంచంలో సమానత్వం ఉండాలని ఒక దేశాన్ని మరో దేశం దోచుకోకూడదని స్పష్టం చేసింది.

## విశాఖ ఉక్కులో నూరు శాతం పెట్టుబడుల ఉపసంహరణ ను ఆమోదించం

- ఉక్కు ఉద్యోగులు



గాజువాక: విశాఖ ఉక్కు కర్మాగారంలో నూరు శాతం పెట్టుబడుల ఉపసంహరణ కు కేంద్ర కేబినెట్ అమోదించడాన్ని వ్యతిరేకిస్తూ ఉక్కు ఉద్యోగులు తరుపున గాజువాక బీజేపీ కన్వీనర్ నరసింగరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ మాధవ్ సమక్షంలో స్టీల్ ప్లాంటు బీజేపీ నాయకులు వెన్నాశ్రీరామమూర్తి, బొండా యల్లాజీ మాజీ మంత్రి, బీజేపీ జాతీయ కార్యదర్శి దగ్గుబాటి పురందీశ్వరికి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఆర్ ఐ యన్ యల్,సెయిల్,ఎన్ ఎం డి సీ,కుదుర్ ముఖ్ ఐరన్ ఓర్ కంపెనీ లిమిటెడ్ ను ఒక గొడుగు క్రిందకు తీసుకొని విశాఖ ఉక్కును కాపాడాలని కోరారు. మాజిమంత్రి డి.పురందీశ్వరీ మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీగా నూటికి నూరు శాతం ప్రభుత్వం పై ఒత్తిడి చేసి ప్లాంటు పరిరక్షణకు మా వంతు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర,కార్పోరేటర్ లు ఇంద్రసేనారెడ్డి, సోంబాబు, సిరసపల్లి నూకరాజు, మహిళామోర్చ నాయకులు శ్రీదేవి తదితరలు పాల్గొన్నారు.




*టింపని స్కూల్ యాజమాన్యం కోవిద్ దృష్ట్యా తల్లిదండ్రులు విన్నపాలను ఉద్యమాలను అర్థం చేసుకొని మానవతా దృక్పథంతో మొత్తం ఫీజుపై 30 శాతం రాయితీ విద్యార్థులందరికీ వర్తింపు చేసినందుకు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన వెసులుబాటును పరిగణలోకి తీసుకున్న టింపనీ స్కూల్ యాజమాన్యానికి సమయం హేమంత్ కుమార్, ఎంఎస్ఆర్ ప్రసాద్,ేవతి, నవ్య శ్రీ, మింది కిషోర్ కుమార్, రేణుక రూప, రేఖ, సంధ్య, సుధ, పావని, లక్ష్మి, మురళి, నాగేశ్వరరావు, రాజేష్ ధన్యవాదాలు తెలియజేశారు.*

### ఎమ్మెల్యే గణేష్ సమక్షంలో

## వైసీపీలోకి చేరిన టీడీపీ నాయకులు

నాతవరం : నాతవరం మండలం చమ్మచింత గ్రామంలో టీడీపీకి చెందిన మాజీ హైస్కూల్ వైస్ చైర్మన్, టీడీపీ కార్యకర్త రామోజు ప్రకాశరావు, కునిశెట్టి వెంకటరమణ, కొంకిపూడి తాతాజీ, రమణ, బాబులు, అప్పన దివాణం, అప్పన వెంకటలక్ష్మిలకు చెందిన 10 కుటుంబాలు నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.



పార్టీలో చేరిన వారికి ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పాలన చూసి వైసిపిలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చమ్మచింత వైసిపి నాయకులు మైనం వెంకటభాస్కర్(బాబు), మైనం గోపి, గ్రామ సీనియర్ నాయకులు వై.అమ్మన్న, గంగబాబు, చమ్మచింత గ్రామ ఎన్నికల ఇన్‌చార్జ్ గుడివాడ లచ్చబాబు పాల్గొన్నారు.

## లంబసింగి స్ట్రాబెర్రీ తోటలను సందర్శించిన ఎంపీ మాధవి



కొయ్యూరు : చింతపల్లి మండలంలోని లంబసింగి గ్రామంలో ఉన్న స్ట్రాబెర్రీ తోటలను అరకు ఎంపి గొడ్డేటి మాధవి ఆదివారం సందర్శించారు.

స్ట్రాబెరీ పంట పండించే పద్దతిని ఏటా ఎకరానికి వచ్చే దిగుబడి, పెట్టుబడి గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు.

గత వారంలో ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహణ్‌రెడ్డి దృష్టికి మన్యంలో పండుతున్న స్ట్రాబెర్రీ గురించి తెలియ జేయడం జరిగిందని, దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి స్ట్రాబెర్రీ రైతులకు మంచి గుర్తింపు తెచ్చే దిశగా చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారని ఎంపీ అన్నారు.



**31వ వార్డు బొడ్డునాయుడు తోట ఏరియాలో అస్సాలాము అలైకుమ్ వ రహమతుల్లాహి వ బరకాతువు (ఆయిషా మహల్లా కమిటి) అధ్యక్షులు ఎండి రెహ్మాతుల్లా, ఎండి అజీమ్, ఎండి యూసూఫ్, ఎస్కె ఖాదరవల్లి, ఎస్కె మీరం, ఎండి రియాజ్, ఎండి ఫిరని, ఎండి ఇలియాస్ ఎస్కె మదీనా భాషా, యాసీన్ ఆధ్వర్యంలో జరిగిన ఖాదరవల్లి ఉర్సు ఉత్సవంలో పెద్దలు బషీర్ ఉల్ ఖాదర్తె, రజా సబ్ పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఉత్సవంలో తెలుగుదేశం పార్టీ బి. ఫామ్ పొందిన 31వ వార్డు టిడిపి కార్పొరేటర్ అభ్యర్ధి మరియు వార్డు అధ్యక్షులు దొడ్డి బాపు ఆనంద్ పాల్గొని ప్రార్ధనలు జరిపారు. ఈ సందర్భంగా బాపు ఆనంద్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా గత 12 సంవత్సరాలుగా ప్రార్ధనలలో పాల్గొవడం ఎంతో సంతోషయాదాయకం అని, ఇక్కడ కోరుకున్న కోరికలు తప్పకుండా నెరవేరుతాయని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకులు దొడ్డి రామానంద్, నవీన్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.**

## పంచాంగం

మాసం : పుష్య; తిథి : త్రయోదశి రా.1.04; పూర్వాషాఢ మ.2.45; వ.రా.10.32ల 12.06.

**మంగళవారం 09-02-2021**

a **మేషం** : సామాజిక కార్య క్రమాల పట్ల ఆసక్తితో వ్యవహరిస్తారు. కళ, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. క్రీడలు, పోటీల్లో రాణిస్తారు. ప్రముఖులతో పరిచయాలు పెంచుకుంటారు. రాజకీయ వ్యక్తులకు చికాకులు తప్పవు. b **వృషభం** : నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. స్పెక్యులేషన్ కలిసివచ్చును. మీ లక్ష్యసాధనకు ప్రముఖులు, ప్రభుత్వ అధికారుల సహకారం అందుతుంది. ఆత్మీయులతో ఉల్లాసంగా గడుపుతారు. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. అవివా హితులకు అనుకూలం. కొత్త పరిచ యాలు ఏర్పడతాయి. c **మిథునం** : ఇతరులపై ఆధార పడక స్వశక్తితోనే మీ పనులు పూర్తి చేసుకోవడం శ్రేయస్కరం. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత వహించండి. ఆత్మీయులకు ఒక ముఖ్య సమాచారం అందించడం వల్ల మీ గౌరవ ప్రతిష్టలు ఇనుమడిస్తాయి.e **కర్కాటకం** : వైద్య రంగంలో వారికి శ్రేయస్కరం. తలపెట్టిన పనులలో విఘ్నాలు, చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. విద్యార్థులలో నూతనోత్సాహం చోటు చేసు కుంటుంది. వాహన యోగం పొందు తారు. e **సింహం** : ఖర్చులు అధికంగా ఉంటాయి. వృత్తి, వ్యాపారాలకు సంబం ధించిన ఒక నిర్ణయం తీసుకుంటారు. ఆడిటర్లకు విశ్రాంతి లభించును. రాబడికి మించిన ఖర్చులు పెరగడంతో ఒకింత ఆందోళనకు గురవు తారు. స్త్రీలకు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. f**కన్య** : కుటుంబీకుస మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. మార్కెటింగ్ రంగాల్లో వారికి అనుకూలత. నిరుద్యోగులతు ఆశాజనకం. దైవ, శుభకార్యాల్లో చురుకుగా వ్యవహ రిస్తారు. స్త్రీలు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. g **తుల** : ప్రేమికుల మధ్య అభిప్రాయభేదాలు తలెత్తవచ్చు. వాహన చోదకులు వాహనం నడుపునపుడు మెల కువ వహించండి. ఆత్మీయులతో విందులు, పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. వస్త్ర, బంగాలు, వెండి, లోహ, రత్న వ్యాపారస్తులకు పురోభివృద్ధి. ప్రముఖుల కల యిక ప్రయోజనకరంగా ఉంటుంది.h **వృశ్చికం** : స్త్రీలకు అపరిచిత వ్యక్తుల విషయంలో మెలకువ అవసకం. చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు. ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. భాగ స్వామి ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. వస్త్రాలు, వస్తువులు అమర్చు కుంటారు. i**ధనుస్సు** : టెక్నికల్, ఎలక్ట్రానికల్ రంగాలలో బాగా అభివృద్ధి చెందు తారు. ఆత్మీయుల కోసం ధనం విరివిగా వ్యయం చేస్తారు. సన్నిహితుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. స్త్రీలకు విలువైన వస్తువులు, ఆభరణాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లు సంతృప్తి, పురోభివృద్ధి. j**మకరం** : మీ ముఖ్యుల కోసం ధనం బాగా వెచ్చించవలసి వస్తుంది. నూతన దంపతులకు ఎడబాటు తప్పదు. ఉద్యోగస్తులు శ్రమకు తగిన ఫలితం పొందుతారు. మీ సంతానం మొండి వైఖరి మిమ్ములను చికాకు పరు స్తుంది. దూరపు బంధువుల ఆరోగ్య విషయంలో ఆందోళన చెందుతారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళుకువ అవసరం.నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదా పడుట వల్ల ఆందోళనకు గురవ తారు.k **కుంభం** : నిరు ద్యోగులకు సదవకాశాలు లభిస్తాయి. మీ యత్నాలకు సన్నిహితులు అన్నివిధాలా సహకారం అందిస్తారు. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల తీరు ఆందోళన కలిగిస్తుంది. L **మీనం** : మీ సంతానం ఉన్నత విద్యావకాశాల గురించి ఆందోళన చెందుతారు. గృహంలో శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. స్త్రీలు విలువైన వస్త్రాలు, ఆభరణాలు అమర్చుకుంటారు. బంధు మిత్రుల కల యికతో నూతన ఉత్సాహం కానవస్తుంది. గృహంలో మార్పులు, మరమ్మత్తులు చేపడతారు.

# ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటు పరం కానివ్వం... ఉక్కు కార్మికులకు అండగా ఉంటాం

-మంత్రి ముత్తంశెట్టి



గాజువాక: స్టీల్ ప్లాంట్ ప్రేవేటికరణ కు వ్యతిరేకంగా, ఉక్కు ఉద్యోగులకు,అఖిల పక్షాల చేపడుతున్న ఉక్కు ఉద్యమానికి మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మద్దతుగా సంఘీభావం తెలియచేశారు. సోమవారం ఉక్కుకర్మాగారం ప్రధాన ద్వారం వద్ద అఖిలపక్ష కార్మికులు ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ప్రయివేటు పరం చేసేందుకు కేంద్రం తలపెట్టిన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నిరసన, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజనాభివృద్ధి క్రిడా శాఖ మంత్రి వర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్లాంట్ ని ప్రవేటీకరణ చెయ్యాలని తీసుకున్న నిర్ణయం పై వ్యతిరేకిస్తూ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఉత్తరం రాసారని తెలిపారు. కార్మికులకు, ఉద్యోగులకు వైకాపా ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. విశాఖ ఉక్కు కోసం రాజకీయాలకు అతీతంగా పని చేయాలన్నారు. ఇప్పటికైనా స్టీల్ ప్లాంట్ ప్రైవేటికరణ అపాలి. స్టీల్ ప్లాంట్ అంటే లక్ష మంది ఉపాధి అంశం. బిజెపి దక్షిణ భారత రాష్ట్రాలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. పోలవరం, రైల్వే జోన్ , విషయంలో కేంద్రం మొండి చేయి చూపించారన్నారు. బిజెపి రాష్ట్రం పట్ల వివక్షత చూపిస్తోంది. స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ పరం చేస్తాను అంటే ఏపీ బీజేపీ నేతలు చూస్తూ ఎలా ఉన్నారని ప్రశ్నించారు. ప్రజలంటే ఉత్తరాది రాష్ట్రాలు మాత్రమేనని బీజేపీ అనుకుంటుందని ఆయన దుయ్యబట్టారు. బడ్జెట్‌లో నిధులు కేటాయించటంలో ఏపీకి మొండిచేయి చూపించింది. విభజన హామీలు అమలు చేయలేదు సరి కదా ఎందరికో ఉపాధి కల్పిస్తున్న స్టీల్ ప్లాంట్ ప్రైవేట్‌పరం చేయాలని కుట్ర చేశారని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ, జనసేన నేతలు ప్రజల ఆకాంక్షను గుర్తు చేసుకోవాలన్నారు.

ప్రధానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాసిన లేఖ.. ప్రజల అభిప్రాయం తెలియచేయటం జరిగిందన్నారు. పవన్‌కల్యాణ్, బీజేపీ నేతలు కేంద్రంపై ఒత్తిడి తేవాలి. ఏపీ ఎంపీల అవసరం లేదని కేంద్రం భావిస్తే పతనం తప్పదు. తెలుగు ప్రజలకు నష్టం కలిగించిన పార్టీలు అడ్రస్ లేకుండా పోయాయి. కేంద్రం మన రాష్ట్రం పట్ల సవితి తల్లిలా ప్రేమ చూపిస్తోంది బిజెపి, జనసేన అధికారంలోకి రావాలని కలలు కంటున్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు సౌమ్యులని, వారికి అన్యాయం జరిగితే ఉద్యమిస్తారన్నారు. జనసేన పవన్ కళ్యాణ్, బిజెపిలు కేంద్ర పెద్దలతో మాట్లాడి ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొనేలా చేయాలి. రాజకీయ జెండాలు పక్కన పెట్టి ప్రజా ఎజెండా తో ముందుకు వెళ్ళాలి. వైయస్ ఆర్ సీపీ ప్రభుత్వం ఎప్పుడు కూడా ప్రజల పక్షాన వుంటుందని పేదల పక్షపాతి సీఎం జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు ఎంవీవీ సత్యనారాయణ, బి. సత్యవతి, గాజువాక ఎమ్మెల్యే లు తిప్పల నాగిరెడ్డి, గుడివాడ అమరనాద్, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు , అఖిల పక్షాల నాయకులు, ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యాత కార్పొరేషన్ డైరెక్టర్ న్యాయవాది అండిబోయిన లక్ష్మీ కు సన్మానం



గాజువాక: అగనంపూడి శ్రీ కౌండిన్య యాత శెట్టిబలిజ సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వుడా కాలనీ వినాయక్ నగర్ కు చెందిన యాత కార్పొరేషన్ డైరెక్టర్, న్యాయవాది అండి బోయిన లక్ష్మీ కు రాష్ట్ర సేవ రత్న అవార్డు వచ్చిన సందర్భంగా అగనంపూడి గ్రామం సంఘ ప్రెసిడెంట్ కడవల ఈశ్వర్ రావు అండి బోయిన లక్ష్మీ ని సోమవారం ఘనంగా సన్మానించడం జరిగింది. శాలువా వేసి పుష్పగుచ్ఛాన్నిచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అందిబోయిన లక్ష్మీ మాట్లాడుతూ యాత కులవృత్తి కత్తి మీద సాము వంటిది కావున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని యాత కులస్తులు అందరూ ఐక్యమత్యంగా ఉండాలని ఒకే తాటిపై నడవాలనికోరారు. ఏ విధమైన సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే అధికారుల దృష్టికి, స్థానిక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి మన సమస్యలను పరిష్కరించుకునే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అండి బోయిన అప్పారావు,కడవల నాయుడు, గెద్దాడ సత్యవతి, పూడి రమణ, కల్లుగీత సంఘం ప్రెసిడెంట్ సన్యాసి రావు, నెల్లి సాధు రావ్ , అప్పలరాజు నెల్లి శ్రీను, సమంగా అప్పల నాయుడు, అండి బోయినా అప్పారావు, నెల్లి తులసి, సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# వార్డు ప్రజలకు అన్నివిధాలా సహాయపడడం తన కనీస బాధ్యత

## కేఎన్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జీవీఎంసీ 32వ వార్డ్ వైసీపీ సీనియర్ నాయకుడు కందుల నాగరాజు



విశాఖపట్నం : వార్డ్ ప్రజలకు అన్ని విధాలా సహాయపడడం తన కనీస బాధ్యత అని కే ఎన్ ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జీవీఎంసీ 32వ వార్డ్ వైసీపీ సీనియర్ నాయకుడు కందుల నాగరాజు అన్నారు. దక్షిణ శాసన సభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్ ఆదేశాలమేరకు సోమవారం వార్డులో పర్యటించిన నాగరాజు ప్రజల క్షేమ సమాచారాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ వార్డులో ఉన్న సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారానికి కృషిచేస్తున్నానన్నారు. స్థానికుడినైన తనకు ప్రజల సమస్యలపై అవగాహన ఉందని పారిశుధ్యం, నీటికొరత, డ్రైనేజీ సమస్యలు, కరెంటు స్తంభాలు అలాగే రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు, పింఛను తదితర సమస్యలు తెలుసుకునేందుకు పర్యటిస్తున్నట్లు తెలిపారు. వాసుపల్లి సహకారంతో వార్డు ప్రజలకు అన్నివిధాలా అండగా ఉంటానని కందుల నాగరాజు హామీ ఇచ్చారు. భీం నగర్,, పూతి వారిమాన్యం, కృష్ణా గార్డెన్స్, కర్రివారివీధి, బొడ్డేటివారివీధి, పిల్లావారి వీధి తదితర ప్రాంతాలలో నాగరాజు పర్యటించి ప్రజలతో మమేకమై పనిచేస్తానన్నారు.

వ్యక్తిగతంగా తమను కలిసి తమ సమస్యలను తెలుసుకుంటున్న నాగరాజును పలువురు స్వాగతించి అభినందించారు.

# వాలంటీర్లు ఆందోళన చెందనవసరం లేదు

## ముఖ్యమంత్రి మీకు న్యాయం చేస్తారనే నమ్మకం ఉంది అన్నారు ఎమ్మెల్యే



నర్సీపట్నం : వాలంటీర్లు పనితీరు ఎంతో చక్కగా ఉందని వేతనాల విషయంలో ఆందోళన చెందవద్దని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు.

సోమవారం ఉదయం మండలంలోని వాలంటీర్ల అంతా ఎమ్మెల్యే ఇంటికి వచ్చి తమకు కనీసం 10 వేలు వేతనం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు. దీనికి స్పందించిన ఆయన మీ పనితీరుకు తగ్గ ఫలితం దక్కుతుందని ఆశిస్తున్నాను అన్నారు.

ఈ విషయాన్ని ముఖ్యమంత్రికి ఫ్యాక్స్ ద్వారా పంపిస్తాం అని హామీ ఇచ్చారు.

# 61వ వార్డ్ ఎన్నిక పరిశీలకులుగా

## మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ



ములగాడ: 61వ వార్డ్ ఎన్నికల పరిశీలకులుగా మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ నియమితులయ్యారు. సోమవారం నగరంలోని పశ్చిమ వైకాపా క్యాంప్ కార్యాలయంలో విశాఖ పశ్చిమ వైకాపా ఎన్నికల పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే ఎస్ ఏ రహమాన్ పశ్చిమ వైకాపా ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మళ్ళా విజయప్రసాద్ సమక్షంలో దాడి సత్యన్నారాయణ కు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా దాడి మాట్లాడుతూ జరగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో 61వ వార్డ్ వైకాపా అభ్యర్థి దాడి సూర్యకుమారి గెలుపుకు కృషిచేస్తానని,

అలాగే ఇదే ప్రాంతంలో మూడు సార్లు కార్పొరేటర్ గా ఎన్నికైన తనకు ప్రజలందరితో సత్సంబంధాలు ఉన్న నేపథ్యంలో పారిశ్రామిక ప్రాంతాల్లో ని 7వార్డుల వైకాపా అభ్యర్థులు గెలుపుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

# జీవీఎంసీ లో కోవిడ్ వ్యాక్సిన్ ప్రత్యేక కౌంటర్ ను పరిశీలించిన

## జివిఎంసి కమిషనర్ జి.సృజన





విశాఖపట్నం : జీవీఎంసీలో ప్రత్యేక కౌంటర్ల ద్వారా అధికారులకు, సిబ్బందికి కోవిడ్ వ్యాక్సిన్ వేస్తున్నట్లు జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన అన్నారు. సోమవారం, జీవీఎంసిలో కోవిడ్ వ్యాక్సిన్ కొరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ ను ప్రధాన వైద్యాధికారి కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి తో కలసి ఆమె పరిశీలించారు. కోవిషీల్డ్, కోవాగ్జిన్ టీకాలు సురక్షితమైనవని, జీవీఎంసి అధికారులు, సిబ్బంది పారిశుధ్య కార్మికులు, ఎటువంటి అపోహలకు పోకుండా వ్యాక్సిన్ వేయించుకోవాలని కమిషనర్ కోరారు. రెండవ దశలో వ్యాక్సినేషన్ వేసే కార్యక్రమం నగరంలో కల 32 పట్టణ ప్రజారోగ్య కేంద్రాలలో ఇప్పటికే ప్రారంభించడం జరిగిందని, వ్యాక్సినేషన్ కొరకు ప్రధాన కార్యాలయం మరియు జోనల్ కార్యాలయాలో సిబ్బంది, పారిశుధ్య కార్మికులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

**కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకున్న జీవీఎంసి అదనపు కమిషనర్:-** సోమవారం, చిన్న వాల్తేర్లో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జివిఎంసి అదనపు కమిషనర్ డా. వి. సన్యాసిరావు కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎటువంటి అపోహలకు పోకుండా సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు, కోవిడ్ వ్యాక్షిన్ వేసుకోవాలని కోరారు.

# 31పాత/42కొత్త వార్డ్ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్



విశాఖసిటీ : ఆశిల్‌మెట్ట, అశోక్‌నగర్, ఎమ్మెల్యే కార్యాలయంలో 31పాత/42కొత్త వార్డ్ రాబోయే జీవీఎంసీ ఎన్నికల దృష్ట్యా విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసిన విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చిన కష్టపడి పని చేసి గెలిపించి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. అందరు కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉంటూ ఎక్కడ ఏ సమస్య వచ్చినా దగ్గరుండి సచివాలయాలకు తీసుకుని వెళ్లి లేదంటే ఎమ్మెల్యే దృష్టికి తక్షణమే తీసుకుని వచ్చి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. వైస్సార్సీపీ ని బలపరిచే విదంగా పని చేస్తూ, ప్రజలల్లోకి తీసుకొని వెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బూత్ ప్రెసిడెంట్స్ కోరారు. అన్ని కులాల వారిని కలుపుకొని వైస్సార్ కుటుంబ సభ్యులగా గుర్తించి పని చేయాలని సూచించారు. ఎవరికి బాగోలేక పోయిన, చనిపోయిన వారి ఇంటికి వెళ్లి పరామర్శించి పేదవారైతే వారికి వైస్సార్ సంక్షేమ పథకాలు ద్వారా సహాయం చేయడం వంటి కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు విశాఖ దక్షిణ ఎలక్షన్ పర్యవేక్షకులు .చింతలపూడి వెంకట రామయ్య, వార్డ్ ప్రెసిడెంట్ షేక్ జుబేర్, కార్పొరేటర్ అభ్యర్థి ఆళ్ల లీలావతిలి లిబులుసు జగదీష్, ఆళ్ల శ్రీనివాసరావులి , సీనియర్ నాయకులు, స్టేట్ కమిటీ, జిల్లా కమిటీ సభ్యులు, బూత్ ప్రెసిడెంట్స్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

# తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి ఇవ్వండి

## - జీవీఎంసి అదనపు కమిషనర్ డా.వి.సన్యాసిరావు



విశాఖపట్నం : తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ డా.వి.సన్యాసిరావు అన్నారు. సోమవారం క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా, 5వ జోన్ పరిధిలోని 61వ వార్డులోని చిన్నగంట్యాడ, చైతన్య నగర్, జడ్పీ జంక్షన్ తదితర ప్రాం తాల్లో పర్య టించారు. కాలువలను, డ్రైన్స్ ను శుభ్రం చేయాలని, రోడ్డుపై ఉన్న చెత్తలను వెంట వెంటనే వాహనాల ద్వారా డంపింగ్‌యార్డ్ కు తరలించాలని, శానిటరీ ఇన్ స్పెక్టరు ను ఆదేశించారు.

డోర్ టు డోర్ చెత్తను సేకరించే ప్రక్రియను అడిగి తెలుసు కున్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం, చెత్త తరలించే వాహనాలకు వెహికల్ ట్రాక్స్ ను పరిశీలించారు. ఈ పర్యటనలో 61వ వార్డు శానిటరి ఇన్ స్పెక్టరు, వార్డు శానిటరీ కార్యదర్శులు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తొలిదశ పోలింగ్ కు ఏర్పాట్లు రెడీ..

-258 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
-559 మంది పోలింగ్ అధికారులు
-200 మంది పోలీస్ బందోబస్తు



దేవరాపల్లి : మండలంలోని 27 గ్రామ పంచాయతీలలో మంగళవారం తొలి దశ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు అధికారులు సిద్ధం చేశారు. 258 పోలింగ్ కేంద్రాల్లో 559 పోలింగ్ అధికారులు ఉంటారు. వీరికి సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో అధికారులు ప్రత్యేక ఎన్నికల శిబిరం ఏర్పాటు చేసి బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలను, అందజేశారు. విరినీ మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలకు 24 ఆర్టీసీ ప్రత్యేక బస్సుల ద్వారా పోలింగ్ సిబ్బందిని తరలించారు.పోలింగ్ విధులు నిర్వహించిన వీరిలో 24 మంది ఆర్ ఓ లు, 248 మంది పి ఓ లు, 248 మంది ఏపీఓలు, ఓ పి ఓ లను 39 మందిని నియమించారు. అదేవిధంగా మండలంలోని పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి 200 మంది పోలీసు సిబ్బందిని తరలించారు. ఒక డిఎస్ పి, ఒక సీఐ, 12 మంది ఎస్ఐ లతో ఈ బందోబస్తు ఏర్పాటు చేశారు.



ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జి. మహాలక్ష్మి, తహశీల్దార్ జె.రమేష్ బాబు, ఎంపీడీవో సిహెచ్. సుబ్బలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారి సిహెచ్. రవీంద్రబాబు, డిప్యూటీ తహశీల్దార్ డి.అరుణ్ చంద్,ఉపాధిహామీ ఎపిఓ చంద్రకళ, మండల పరిషత్, తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# సురక్షత ప్రయాణం పై అవగాహన

## పరవాడ ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ




పరవాడ : మండలము లోని లంకెలపాలెంలో వైజాగ్ సిపి అదేశాలు మేరకు సురక్షతప్రయాణం అనే కార్యక్రమాన్ని ఉద్దేశించి అవరనేస్ ప్రోగ్రమ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ట్రాఫిక్ ఎస్ ఐ రామకృష్ణ మాట్లడుతూ ప్రతి ఒక్కరు హెల్మేట్ దరించాలనీ, సీటు బెల్ట్ దరించాలనీ, స్పీడుగా ప్రయాణము చేయరాదు అని మద్యం సేవించి వాహనాలు నడపరాదు అని తెలిపారు.

వీటిపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పూతదశలో జీడిమామిడి తోటలు

గొలుగొండ : జీడిమామిడి తోటలు పూత దశకు రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం చలి ప్రభావం తగ్గడంతో ఈ తోటలకు పూత అధికంగా వస్తోంది. మార్చి నాటికి పిందెలు వస్తాయనే ఉద్దేశ్యంతో రైతులు చీడపీడల నివారణకు పురుగు మందులు పిచికారీ చేస్తున్నారు. మండలంలో అనంతసాగరం, చంద్రయ్యపాలెం, దోనిపాలెం, వడపర్తి, సాలికమల్లవరం, పొగచెట్లపాలెం ప్రాంతాల్లో జీడిమామిడి తోటలు విస్తారంగా ఉన్నాయి. ప్రస్తుతం వీటికి తేనె బంక, టీ దోమ తెగుళు రాకుండా మందులు చల్లుతున్నారు. ప్రస్తుతానికి పూత బాగుందని, వాతావరణం అనుకూలిస్తే మంచి ఆదాయం వస్తుందని రైతులు ఆశిస్తున్నారు.



తూ. గో.జిల్లా స్క్రోలింగ్ పెద్దాపురం మహారాణి కళాశాలలో పెద్దాపురం మండలానికి సంబంధించి గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ మెటీరియల్ పంపిణీ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి.

# వి.మాడుగుల కింతలి రోడ్లో యువకుడి దారుణ హత్య

*- 13 గంటల్లోనే చేధించిన పోలీసులు - ముద్దాయి అరెస్ట్, రిమాండ్ కు తరలింపు*

*- చోడవరం సీఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్*



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చోడవరం సీఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్

చోడవరం : వడ్డాది మాడుగుల పోలీస్ స్టేషన్ పరిధి ఘాట్ రోడ్డు - కింతలి ప్రధాన రహదారి సమీపంలో నిరుపయోగంగా ఉన్న వాటర్ ప్లాంట్ భవనంలో జంపెన గ్రామానికి చెందిన యువకుడు తాటికొండ స్వామి నాయుడు (25) హత్య ఉదంతం ఆదివారం స్థానికంగా కలకలం రేపింది. హత్య జరిగిన 13 గంటల్లోనే పోలీసులు చేధించి నిందితుడిని అరెస్టు చేసి రిమాండు కు తరలించారు. దీనికి సంబంధించి చోడవరం సీఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్ సోమవారం అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. తాటికొండ స్వామి నాయుడు ఫైనాన్స్ వ్యాపారం చేస్తూ, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు.

ఆదివారం మృతుడు స్వామి నాయుడు వద్ద ఉన్న 18 లక్షల రూపాయలను కాజేసేందుకు చోడవరం పట్టణంలో ప్రైవేటు డిగ్రీ కళాశాలలో బీకాం కంప్యూటర్స్ చదువుతున్న యువకుడు పిచ్చేటి ఉపేంద్ర (20) పథకం రచించాడు. దీనిలో భాగంగా స్వామి నాయుడు కు మాయమాటలు చెప్పి పూర్తిగా మద్యం తాగించి కింతలి రోడ్డు లో పాడుబడిన భవనం వద్దకు తీసుకుని వెళ్ళి మారణాయుధాలతో దాడి చేసి హత్య చేసి నగదు తో పరారయ్యాడు. మృతుడు తాటికొండ స్వామి నాయుడు రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో అతని బావ మజ్జి నాగ వెంకట సత్యనారాయణ వి మాడుగుల పోలీసులకు ఫిర్యాదు చేశారు. హత్య ఉదంతం తెలుసుకున్న చోడవరం సీఐ మహమ్మద్, వి మాడుగుల ఎస్ఐ రామా రావు సిబ్బందితో కలిసి ముమ్మరంగా దర్యాప్తు చేపట్టారు. అనకాపల్లి సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ కే శ్రావణి సూచనల మేరకు దర్యాప్తు చేపట్టి 13 గంటల వ్యవధిలోనే నిందితున్ని పట్టుకొని అతని వద్ద నుంచి 18 లక్షల నగదు, హత్యకు ఉపయోగించిన మార న ఆయుధాన్ని, హ తు డు సెల్ ఫోను సీజ్ చేసి రిమాండ్కు తరలించారు. గంటల వ్యవధిలోనే హత్యోదంతాన్ని ఛేదించడం తోపాటు, నగదును రికవరీ చేసి నిందితుడిని పట్టుకున్న సీఐ మహమ్మద్, ఎస్ ఐ, రామారావు, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ కృష్ణా రావు అభినందించారు. సకాలంలో స్పందించిన పోలీసులకు ప్రత్యేక ప్రోత్సాహం అందించనున్నట్లు సిఐ తెలిపారు.

## నేడు స్వతంత్ర సమరయోధులు

# ఎం.ఎస్.రాజలింగం జయంతి



గోపాలపట్నం : గాంధేయవాది న్యాయవాది ఎంఎస్ రాజలింగం1919 ఫిబ్రవరి 9న తెనాలి సమీపంలో ఈమని గ్రామంలో జన్మించారు వరంగల్లో స్థిరపడ్డారు1952లొ వరంగల్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు బూర్గుల రామకృష్ణారావు మంత్రివర్గంలో పిడబ్ల్యుడి మంత్రిగా పని చేశారు1957లొ వరంగల్ జిల్లా చిల్లంచర్ల నుంచి రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచారు 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి జైలుకు వెళ్లారు రెండు సంవత్సరాల పాటు గాంధీ ఆశ్రమంలో మహాత్మా గాంధీకి చేదోడుగా ఉన్నారు వరంగల్ జిల్లాలో సంభంపల్లి లో సర్వోదయ కేంద్రాన్ని ఏర్పాటు చేసి మహాత్మ గాంధీ ఆశయా లను ఊరూరా ప్రచా రం చేశారు ప్రజల్లో స్వతంత్ర ఉద్యమ స్పూర్తిని రగిలించారు వరంగల్ జిల్లా నుంచి తొలి సారిగా రాష్ట్ర మంత్రివర్గంలో ప్రాతినిధ్యం వహించారు గాంధీ భవన్ ట్రస్ట్ కు ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర సమరయోధులు సంఘానికి అధ్యక్షులుగా ఉన్నారు 2012 జనవరి 23న హైదరాబాద్ మెడిసిటీ ఆసుపత్రిలో రాజ లింగం కాలధర్మం చెందారు ఈయన మరణం తో రాష్ట్రం గాంధీ తరానికి చెందిన ప్రముఖ వ్యక్తిని కోల్పోయినట్టు అయింది వీరి చివరి శ్వాస వరకు గాంధీజీ సిద్ధాంతాలను తూచా తప్పక ఆచరించారు. మరణానంతరం వీరి నేత్రాలను ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి కి దానం చేశారు

# వ్యాయామం వల్ల మానసికోల్లాసం, శరీరధారుద్యం పెంపొందించుకోవచ్చును

## విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎమ్.వి.వి.సత్యనారాయణ




విశాఖపట్నం : వ్యాయామం వల్ల మానసి కోల్లాసం, శరీర ధారుడ్యం పెంపొందించుకోవచ్చని విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎమ్.వీ.వీ.సత్యనారాయణ అన్నారు. సాగర్ నగర్ లో ఎఫ్ 02 ఫ్యాబులస్ ఫిట్నెస్ జిమ్ అండ్ ఏరోబిక్స్ వ్యాయామ శాల ను ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజూ వ్యాయామం చెయ్యడంవల్ల ఆరోగ్యసమస్యలు దరిచేరవన్నారు.మరో ముఖ్యఅతిథి వైసీపీ నగర అధ్యక్షుడు వంశి క్రిష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ అనుభవజ్ఞులైన ట్రైనర్లవల్ల సులభంగా వ్యాయామం చేయవచ్చన్నారు. మహిళలకు పురుషులకు వేరు వేరు గా కోచ్ ల వల్ల వ్యక్తిగతంగా శిక్షణ లభిస్తుందన్నారు. సాగర నగర ప్రాంత వాసులకు ఈ వ్యాయామశాల ఎంతగానో ఉపయోగపడుతుందని, ఆధునిక వ్యాయమ సామాగ్రి, అనుభవజ్ఞులైన కోచులు ఉండటంవల్ల ఉల్లాసంగా, ఉత్సాహంగా సులభతరమైన వ్యాయామం చేసుకోవచ్చన్నారు. వ్యాయామశాల యజమానులు డీ.ఎన్.వీ.గణేష్,పీ.చంద్రశేఖర్,జీ.ఎమ్.రావు లు వచ్చిన అతిధులను అహ్వానించి వ్యాయామశాల వివరాలు తెలిపారు.

# రామమందిర నిర్మాణానికి నిధి సమర్పణ



అచ్యుతాపురం : అయోధ్య రామమందిర నిర్మాణానికి నిధి సమర్పణ చేసే అవకాశం రావడం మన అదృష్టమని సమరతా సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ బి.వి.రమణ అన్నారు. సోమవారం మోసయ్యపేటలో రామ మందిర నిధి సమర్పణకు వైసిపి నాయకులు కొమ్మోజు ఈశ్వరరావు రూ. 11,111 చెక్ ను సమరతా సేవా ఫౌండేషన్ వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ఎఫ్ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు, రెడ్డి అప్పలనాయుడు, స్వయం సేవకులు మేరుగు రాజారావు తదితరులు ఉన్నారు.

# కనకలవీధి లో 31వ వార్డు టీడీపీ అభ్యర్ధి వానపల్లి శ్రమదానం..



విశాఖపట్నం : జీవీఎంసీ పరిధి 31 వ వార్డు కనకలవీధిలో ఆదివారం వార్డు టీడీపీ అభ్యర్ధి వానపల్లి రవికుమార్ స్థానిక యువతతో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చూచించారు. కోలనిలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యువతకు క్రికెట్ కిట్లులను రవికుమార్ అందజేశారు.

ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్న వానపల్లి రవికుమార్ ను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు సారిపల్లి మహేష్, శ్రీను, కనకరాజు, గణేష్, అబ్బాస్, అప్పారావు, శేఖర్, కృష్ణ, వెంకటాద్రి, చంటి, రఘు, పండు, మధు, శివ, వంశీ, రాంబాబు సతీష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ సర్పంచ్ అభ్యర్ధులుగా

# సిరపురపు, వెన్నల పేర్లు ఖరారు





పరవాడ : పరవాడ మండలం వెన్నలపాలెం, పరవాడ గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులు గా వెన్నలపాలెం పంచాయతీ అభ్యర్థి గా వెన్నెల అప్పారావు, పరవాడ గ్రామ పంచాయతీ అభ్యర్థి గా సిరిపురపు అప్పల నాయుడు గార్లను పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ ,పెందుర్తి నియోజకవర్గ స్థానిక సంస్థల పరిశీలకులు ,మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి ,రాష్ట్ర సి.ఈ. సి సభ్యులు పైల శ్రీనివాసరావు, పరవాడ జడ్పీటీసీ అభ్యర్థి పి.ఎస్ రాజు సమక్షంలో ఖరారు చేశారు... వెన్నలపాలెం, పరవాడ గ్రామాల్లో జరిగిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు పరవాడ సర్పంచ్ అభ్యర్థి గా సిరిపురపు అప్పలనాయుడు పేరును ప్రతిపాదించగా అందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు.. వెన్నలపాలెం సర్పంచ్ అభ్యర్థి గా వెన్నెల అప్పారావు పేరును వెన్నెల సన్యాసిరావు ప్రతిపాదించగా అందరూ ఆమోదించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల అప్పల నాయుడు, పెందుర్తి నియోజకవర్గ బూత్ కమిటీల కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు,చల్లా కనకారావు, బొబ్బిలి సత్తిబాబు, బండారు రామారావు, బొంది అచ్చిబాబు,చింతకాయల ముత్యాలు, అరిజిల్లి రవి, పోతల అప్పలనాయుడు, గండి అప్పల నాయుడు, గండి ఈశ్వరరావు, పైల వెంకట రావు, సిరిపురపు అయ్యబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉంది

## మారుమూల గ్రామాల్లో పర్యటించాలని

## టీడీపీ శ్రేణులకు మాజీ మంత్రి కిడారీ శ్రావణ్ కుమార్ పిలుపు



పాడేరు : హుకుంపేట మండలం బాకూరు పంచాయితీ బాకూరు గ్రామంలో పర్యటించి మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ బాకురూ టీడీపీ సర్పంచ్ అభ్యర్థి గా బాకురు వెంకట రమణ రాజును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు అలాగే తరువాత రాష్ట్ర ప్రభుత్వం పై వ్యతిరేకత పెరుగుతుందని తెలుగు దేశం పార్టీ నాయకులు మారుమూల గ్రామాల్లో పర్యటించి ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని ప్రజా సమస్యలపై పని చేసిన వారికే రాబోయే రోజుల్లో ఎంపీటీసీ టికెట్లు ఇవ్వబడతాయి అని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తెలుగు దేశం నాయకులు సద్వినియో గం చేసుకోవా లని ప్రజా సమస్యలపై మారుమూల గ్రామాల్లో తిరగడానికి ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి నేను సిద్ధంగా ఉన్నాను అని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానా లను రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయ డానికి ప్రజలకు చైతన్యం చేయాలని గిరిజన ప్రాంతంలో ఉద్యోగ అవకాశాలు పొందిన గిరిజన అభ్యర్థుల తోనే నింపే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని మాజీ మంత్రి శ్రావణ్ కుమార్‌లి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి టి సి అభ్యర్థి సాగర సుబ్బారావు బాకురు ఎంపిటిసి అభ్యర్థి మజ్జి రత్నలమ్మ టీఎన్ఎస్ఎఫ్ అరకు వ్యాలీ పార్లమెంట్ అధ్యక్షుడు తామార్ల సత్యనారాయణ. వెంకటరావు తెలుగుదేశం పార్టీ నాయకులు బొడ్డ. శ్యామ్ సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గర్భవతిని చేసిన వ్యక్తితో వివాహం జరిపించండి..!

## ప్రియుని ఇంటిముందు ఆందోళన చేపట్టిన మహిళ

## తెరవెనుక వైసీపీ 'చోటా' నాయకుడు కథ నడిపే ప్రయత్నం విఫలం






నర్సీపట్నం : మున్సిపాలిటీ పరిధిలోని....రామారావు పేట 8 వ వార్డు లో నిందితుని ఇంటి ముందు టెంట్ వేసి బాధిత మహిళ నిరాహారదీక్ష చేపట్టింది. ఆ మహిళ కు మద్దతుగా మహిళా సంఘాల అండగా నిలిచాయి. బాధితురాలు తురాల నాగమణి కథనం ప్రకారం....నర్సీపట్నం మండలం కృష్ణాపురం గ్రామంలో నివసించే తురాల నాగమణి కి..10 నెలల క్రితం ఆమెకు వేరే వ్యక్తితో వివాహం అయ్యింది. అయితే కొన్ని కారణాలవల్ల పెద్దల సమక్షం లో విడాకులు తీసుకొని, అమ్మ వారి ఇంటి వద్ద ఉంటుంది. ఈ క్రమంలో 8 నెలల క్రితం పొలం పనికి వెళ్లగా రామారావు పేట లో ధారబాబు అనే యువకుడు నాగమణి ని వెంబడించి బలాత్కరించి, తనను పెళ్లి చేసు కుంటానని మాట ఇచ్చి పలుమార్లు తనను అనుభవించాడు అని...... తను గర్భవతి అని తెలియగానే మొహం చాటేసి వివాహానికి నిరాకరించడంతో బాధితురాలు తన తల్లిదండ్రులతో కలిసి నర్సీపట్నం పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. అనంతరం అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్కు జైలుకు పంపించడం జరిగిందని ఆమె చెప్పింది. ప్రస్తుతం ఆమె ఏడవ నెల గర్భవతి.అతను బెయిల్ పై వచ్చాడని తెలిసి, తనను వివాహం చేసుకోమని అడగగా నిరాకరించడంతో దొరబాబు ఇంటి ముందు నిరాహారదీక్ష దిగింది. తనకు న్యాయం చేసే వరకు పోరాడుతానని నాగమణి స్పష్టం చేసింది. ఆమెకు మద్దతుగా వరలక్ష్మి,తదితర మహిళ సంఘాలు నిలిచాయి.తెరవెనుక ఒక చోటా వైసీపీ నాయకుడు కాద నడిపేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

# 35వ వార్డ్ సమస్యల పరిష్కారం కొరకు కృషి



పూర్ణామార్కెట్ : విశాఖ దక్షిణ నియోజకవర్గం 35వ వార్డు లో శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ ఆదేశాలు మేరకు 6వ రోజైనవార్డులో వెలమపేట లక్ష్మీ నగర్ ప్రాంతంలో గడపగడపకు వెళ్లి సమస్యలపై ఆయొక్క వీధిలోవున్నా ప్రజలతో మమేకమై సమస్యలు అడిగి తెలుసుకుంటూ, సమస్యలన్నీ వైఎస్ఆర్సిపి ద్వారానే పరిష్కారమవుతాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 35వ వార్డు అధ్యక్షులు, కార్పొరేట్ అభ్యర్థి అలుపనకనకరెడ్డి అన్నారు లక్ష్మీ నగర్ ప్రాంతములో నివసిస్తున్న ప్రజలు ఎదుర్కొంటున్న కాలవలు, యూజీడీ లీక్ ల వంటి సమస్యలను ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ గారు ద్వారా సంబంధిత జీవీఎంసీ అధికారులతో పరిష్కారం చేస్తామని కనకరెడ్డిహామీ ఇచ్చారు ఈ యొక్క కార్యక్రమం లో వార్డు సీనియర్ నాయకులు. ఆదివిష్ణురెడ్డి, యాసీన్. మదీనా, తేజ,గణేష్, మహమ్మద్ అలీ, నగేష్ అభిద, కనకమహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానాపురం స్మశానవాటికను సందర్శించిన జీవీఎంసీ కమిషనర్ సృజన



విశాఖపట్నం : జ్ఞానపురం కూడలి వద్ద నున్న స్మశానవాటికను జీవీఎంసీ కమిషనర్ సృజన సోమవారం సంధర్శించారు . ్ఞనపురం స్మశానవాటికలో వసూళ్లకు పాల్పడుతున్నారన్న సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న ఆమే అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తమని సంబందిత సిబ్బందికి హెచ్చరించారు . అదేవిదంగా స్మశానవాటిక లోపలకి ప్రైవేట్ వ్యక్తులకు సంబంధిత వాహనాలు లోపలకి అనుమతించరాదని శనేటరి ఇనస్పెక్టర్ కి సూచించారు . స్మశానవాటిక స్థానిక ప్రజలకి అందుబాటులో వుండే విదంగా చూడాలని సూచించారు . స్మశానవాటిక వాటిక విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించరు. ఆమే వెంట జీవీఎంసీ జోన్ -4 కమిషనర్ పి.సింహచలం , సి.ఈ వెంకటేశ్వర రావు, ఎస్ .ఈ శివ ప్రసాద్ రాజు తదితరులు ఉన్నారు

# నూకాంబికా ఆటో డ్రైవర్స్ సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ

భీమునిపట్నం : పాత బస్టాండ్ వద్ద శ్రీ నూకాంబికా ఆటో డ్రైవర్స్ సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ పరిచయం నిమిత్తం ఆటో కార్మికుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.ఎస్.ఎన్ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికులకు రిటైర్మెంట్ వయస్సు వచ్చేసరికి ఫెన్షన్ వచ్చే విధంగా వారికి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు.అంతేకాకుండా హెల్త్ కార్డులు,స్పేర్ పార్ట్స్ కు సబ్సిడీ ఇవ్వాలని, డిజిటల్ రద్దు చేయాలని, వారి పిల్లలకు స్కాలర్ షిప్పులు ఇవ్వాలని, ఇల్లు లేని వారికి ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని తదితర అంశాలపై డిమాండ్ చేసారు. ఆటో కార్మికులు అందరూ కలిసి ఉండి సాధించాలనీ చెప్పారు. అనంతరం నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఇందులో అధ్యక్షులు పీతలరాజారావు, వైస్ ప్రెసిడెంట్ ఆనంద్, పోతురాజు సెక్రటరీ,గౌరీ సంతోష్ సహాయ కార్యదర్శి,సురేష్ కోశాధికారి, కమిటీ సభ్యులు మన్యాల ఈశ్వర్రావు,పీతల అప్పలరాజు, అప్పారావు లు ఎన్నికయ్యారు.

# స్టీల్ ప్లాంట్ పై కన్నెస్తే కళ్ళు పీకేస్తాం

## ప్రజాగాయకుడు దేవిశ్రీ



విశాఖపట్నం : స్టీల్ ప్లాంట్ ను అమ్మడానికి వాడేవడు కొనడానికి వీడెవ్వడు అంటూ ప్రజాగాయకుడు మజ్జి దేవిశ్రీ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఆట,పాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కుని పోరాటం చేసిన అమరవీరులను స్మరిస్తూ ఓ పాట పాడారు ఈ సందర్భంగా విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కుని నినదించిన వారెందరో... పోరుదారిలో అశువులు బాసిన అమరవీరులు ఎందరో అంటూ పల్లవితో సాగిన పాట కేంద్ర పాలకుల ధమన నీతిని దుయ్యబట్టారు నరేంద్రమోదీ పాలన సంపన్నులకు కొమ్ముకాసే విదంగా వున్నదని అన్నారు అచ్చేదిన్ అంటే

మేము సభరపడ్డాము కానీ ప్రజలు సచ్చే విందంగా పాలన చేస్తున్నారని అన్నారు మోడీ పాలనలో కేడీలు రాజ్యం ఎళుతున్నారని అడిగే వాడికి బేడీలు కేంద్ర పృభుత్వం ఎస్తుందని అన్నారు తెన్నేటి విశ్వనాధం, అమృతరావు పోరాటం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు ఈ స్టీల్ ప్లాంట్ ని అమ్మేస్తే చూస్తూ ఉరోకోమని పోరుబాటలో ప్రజలని సన్నదం చేస్తామని దేవిశ్రీ అన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్య రామకృష్ణ, రోజా బోబ్బాది అప్పారావు,కోటేస్వరరావు,చంటిబాబు, రాము తదితరులున్నారు.

# 92వ వార్డు టీడీపీ అధ్యక్షునిగా మూర్తి పట్నాయక్

గోపాలపట్నం : జీవీఎంసీ 92 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా మూర్తి పట్నాయక్ నియమితులయ్యారు పశ్చిమ నియోజక వర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మూర్తి పట్నాయక్ను 92 వ వార్డు టిడిపి అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు

మూర్తి పట్నాయక్ గతంలో వార్డు తెలుగు యువత అధ్యక్షుడిగా రెండు పర్యా యాలు అలాగే జిల్లా కమిటీ సభ్యునిగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా పని చేశారు.

ఈ సందర్భంగా మూర్తి పట్నాయక్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా నని తనపై నమ్మకంతో బాధ్యతలను అప్ప గించిన ఎమ్మెల్యే గనబాబుకి కృతజ్ఞతలు తెలిపారు.

# స్పందన కార్యక్రమానికి 19 వినతులు

శ్రీకాకుళం : స్పందన కార్యక్రమానికి 19 వినతులు వచ్చాయి. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలోని స్పందన విభాగంలో స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో కరోనా నేపథ్యంలో ప్రజలు జిల్లా ప్రధాన కేంద్రానికి రాకుండా ఫోన్ ద్వారా ఇ-మెయిల్ ద్వారా వినతులు తెలియచేశారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి ఫోన్ చేసి ప్రజలు తమ ఫిర్యాదులను తెలియజేసారు. వాటి వివరాలు ఇలా రాజాం మండలం కంచరాం గ్రామం నుండి కె.దివ్వ ఫోన్ చేస్తూ పెళ్లి కానుక ఇప్పించాలని కోరారు. శ్రీకాకుళం మండలం బైరివాని పేట నుండి ఎం . మోనికా ఫోన్ చేస్తూ పెళ్లి కానుక ఇప్పించాలని కోరారు. రాజాం మండలం అక్కరాపల్లి గ్రామం నుండి ఎ. శ్రీలక్ష్మి అమ్మ ఒడి డబ్బులు రానం దున ఇప్పించాలని కోరారు.

# ప్రజాసేవలో తరిస్తున్న...జాగరపు....

## - సేవతత్పరుడు జాగరపు శ్రీను కు 'జ్యోతిరావు పూలే ఫెలోషిప్' జాతీయ అవార్డ్





గాజువాక: పుట్టేటప్పుడు అమ్మ కడుపు నుంచి పిడికిలి బిగించి భయటపడతాం..... ఆకాశానికి చేయి చూపించి ఏమి తీసుకో పాలెం అంటూ కన్ను మూస్తాం.....పుట్టిన వాడు ఎంతటి వారైనా మట్టిలో కలిసి పోక తప్పదు..... కానీ పుట్టినందుకు జన్మ ను సార్థకం చెయ్యాలని... అందరిలో ఒక్కడిగా కాకుండా..... కొందరిలో మేటిగా ఉండాలనుకున్న వాళ్ల వరుసలో ముందుంటూ.....ప్రజాసేవలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పర్చుకుంటూ.. ప్రజాసేవకు.. మరోరూపంగా..నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్న "జాగరపు



శ్రీను". విశాఖ జిల్లా... గాజువాక , సనత్ నగర్ చెందిన జాగరపు శ్రీను

జాతిపిత మహాత్మ గాంధీ...మదర్ తెరిసా ఆశయాలతో 2012 నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు, 24 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి సుమారు 6400కు పైగా ఆపదలో ఉన్నవారికి రక్తం అందించడమే కాకుండా ఎన్నో ప్రజా సమస్యల పైన పోరాడి, అధికారుల దృష్టికి సామాజిక భవనం, కల్వర్టులు, విద్యుత్ దీపాలు, శిధిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలను మార్పించడం, రోడ్లు రిపేర్లు, కాలువలు, రోడ్లు సమస్యను తీసుకువెళ్లి సుమారు 80 లక్షల రూపాయల పైగా పనులు చేయించి ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని ఏర్పర్చుకున్నాడు. స్వచ్ఛభారత్ అవార్డు జాతీయ సేవ రత్న అవార్డు, రోటరీ బ్లడ్ బ్యాంక్ , సంజీవిని బ్లడ్ బ్యాంక్ ఇలా ఎన్నో అవార్డులు కైవసం చేసుకున్న జాగరపు కించెత్తు గర్వం లేని వ్యక్తిగా బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలుస్తున్నాడు. కోవిడ్- 19 కరోన కష్టకాలంలో గాజువాక నియోజకవర్గం లో సుమారు మూడు వేలకు పైగా మాస్క్ లు ,సానిటైజర్లు, గ్లౌజులు, కొంతమంది రోడ్ సైడ్ ఉన్న పేద ప్రజలకు అల్పాహారం పంపిణీ, కొంతమంది పని లేక ఇబ్బంది వ్యక్తులకు రైస్ నిత్యవసర వస్తువులు పంపిణీ చేసి పేదలపెన్నిధి గా...నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు.

**సేవా తత్పరుడు కి సన్మానం...**

భారతీయ దళిత సాహిత్య అకాడమీ న్యూఢిల్లీ , 36వ జాతీయ అవార్డ్స్ లో భాగంగా 13,14, మార్చ్ లో2021 మహాత్మ జ్యోతిబాపూలే

నేషనల్ ఫెలోషిప్ అవార్డు 2020 ను విశాఖపట్నం గాజువాక మహాత్మా మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్, ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం, చాకిరేవు రజక సంఘ విశాఖ జిల్లా అధ్యక్షులు అయినటువంటి జాగరపు శ్రీను ఈ అవార్డుని కైవసం చేసుకున్నాడు. ప్రజలకు నిరంతరం సేవ చేస్తూ, ప్రజా ప్రయోజనాల కోసం నిరంతరం పాటుపడుతూ, మానవతా దృక్పథముతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ.. బీసీల సమస్యల పట్ల, రజకులు సమస్యల పట్ల పోరాడి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే దిశగా చేస్తూ,ఆపదలో ఉన్నవారికి విశాఖ జిల్లాలో వేల మందికి రక్తం అందజేస్తున్న శ్రీను కు ఈ అవార్డ్ ను ఇవ్వడం ఆనందంగా ఉందని పలువురు అభినందనలు తెలియజేశారు. ప్రస్తుతం నేషనల్ ఫార్మ్ ఫార్ సోషల్ జస్టిస్ జాతీయ అధ్యక్షులు గురుదేవ్ జి నెల్లి న్యూఢిల్లీ ,ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్ రావు, చాకిరేవు రజక సంఘం ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు డాక్టర్ పార్థసారథి ప్రోత్సాహం తో జాగరపు శ్రీనులాంటి మంచి మనసు కలిగిన వ్యక్తికి నేషనల్ అవార్డు రావడం మనందరికీ గర్వకారణమని, మరిన్ని మంచి పనులతో ముందుకు దూసుకుపోవాలని మనం అందరం కోరుకుందాం.

**జాగరపు మాటల్లో.... "ప్రజలకు సేవచేయడం... ప్రజా సమస్యలు పరిష్కరించడం...నాకున్నదానిలో ఎంతోకొంత పరోపకారనికి వెచ్చించడంలోనే నాకు ఆనందం......ప్రాణం ఉన్నంతవరకు ప్రజా సేవకే అంకితం.. దీనికి స్ఫూర్తిదాతలు మహాత్మాగాంధీ.. మదర్ తెరిసా...."**

# ఎక్స్పి 100 ప్రీమియం పెట్రోల్ ను ప్రారంభించిన ఇండియన్ ఆయిల్ సంస్థ

విశాఖపట్నం : స్పోర్ట్స్ బైక్స్ వినియోగదారుల కోసం ఎక్స్ పి 100 ప్రీమియం పెట్రోల్ ను ఇండియన్ ఆయిల్ అందుబాటులోకి తెచ్చింది.ఈ సందర్భంగా సంస్థ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ఏక్సిక్యూటివ్ డైరెక్టర్ ఆర్ ఎస్ ఎస్ రావు ఎంవీపీ అప్పుఘర్ ఐఓసీ పెట్రోల్ బంక్ లో జరిగిన కార్యక్రమంలో ఈ సేవలను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ %ఖజా% లో తొలి సారిగా ఐఓసీ విశాఖ లో ఈ సేవలను ప్రారంభించడం జరిగిందన్నారు. స్పోర్ట్స్ బైక్స్, కార్లుకు ఈ పెట్రోల్ ను వినియోగించడం జరుగుతుందన్నారు. ఈ పెట్రోల్ వినియోగం ద్వారా మంచి మెంటెనెన్స్ లభిస్తుందన్నారు. ఇప్పటికే దేశంలోని 21 నగరాల్లో ఈ పెట్రోల్ సేవలు అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. %ూ% లో తొలిసారి ఐఓసీ ద్వారా ఈ సేవలను అందుబాటులో తేవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ జనరల్ మేనేజర్ ఇంచార్జ్ అతను మండల్,విశాఖ డివిజన్ డిజిఎం కుంతల్ ముఖర్జీ, ఆర్ ఎస్ సీనియర్ మేనేజర్ పి. సంపత్ పలువురు ఐఓసీ ఉద్యోగులు, వినియోగదారులు పాల్గొన్నారు.

# ఈనెల 20నుంచి 23వరకు శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ జాతర మహోత్సవాలు

భీమునిపట్నం : చిన్న బజార్ రెల్లి వీది లో ఉన్న శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ జాతర మహోత్సవాలు ఈనెల 20 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షులు వెరుపండా శేఖర్ తెలిపారు. 20 వ తేదీన తోలేళ్ళ ఉత్సవం, 21న అనుపు ఉత్సవం, దర్శనం, 23 న కుంకుమ పూజలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆలయ ధర్మకర్తలు పుసులూరు వెంకట జగన్నాథం ఆధ్వర్యంలో జరగనున్న జాతర మహోత్సవాలు లో భాగంగా ఆలయ నిర్మాణం కొరకు మొక్కలు ఉన్నవారు 770232 2835నంబర్ ను సంప్రదించాలనీ ఆయన కోరారు. ఆలయ దర్శనం కు వచ్చిన ప్రతీ ఒక్కరు మాస్కు ధరించి, మూడు అడుగుల దూరం పాటించాలనీ తెలిపారు.

# చత్తీస్గడ్ లో జరగబోయే నేషనల్ మీట్కు భీమిలి వెటర్న్స్ ఎంపిక

భీమునిపట్నం : జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ వైజాగ్ ఆధ్వర్యంలో విశాఖ పోలీస్ బేరక్స్ లో వెటర్న్స్ సెలక్షన్స్ జరిగాయి. ఇందులో భీమునిపట్నం కు చెందిన కందుకూరు నాగేశ్వరరావు, లావణ్య, టి.భీమారావు, టి.అరుణ, జయరాముడు,భారతి లు ఈ ఏడాది మార్చి 20న చత్తీస్ గడ్ లో జరగబోయే నేషనల్ మీట్ కు సెలక్ట్ అయ్యారు.

# విశాఖ అభివృద్ధికి ఇతర నగరాల నమూనాల పరిశీలన

## పలు నగరాల నమూనాలతో విశాఖ అభివృద్ధికి కృషి

### - జివిఎంసి కమిషనర్ డా. జి.సృజన



విశాఖపట్నం : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జీవీఎంసీ కమిషనర్ డా. జి. సృజన రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్లతో కలిసి జిహెచ్ఎంసి, మరియు మధ్యప్రదేశ్ లోని ఇండోర్ కార్పొరేషన్ ను సందర్శించి అక్కడ జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను అధ్యయనం చేశారు. ఆమె అధ్యయనం చేసిన పలు అంశాలను, కార్పొరేషన్ ఉన్నతాధికారులతో పాలుపంచుకున్నారు. సోమవారం, ఆమె చాంబర్లో, తమ పర్యటన వివరాలను ఉన్నతాధికారులకు వివరిస్తూ, అక్కడ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల నమూనాలను ఆదర్శంగా తీసుకొని, విశాఖ నగరాభివృద్ధికి తగు మాస్టర్ ప్లాన్ ను తయారు చేయాలని సూచించారు. ముఖ్యంగా, జిహెచ్ఎంసి పరిధిలో జరుగుచున్న పార్కులను, వివిధ నమూనాలతో అభివృద్ధి చేసి, దేశంలోనే మంచి పేరు సంపాదిస్తున్నాయని చెప్పారు. జిహెచ్ఎంసి లోని పార్కులు ప్రత్యేక థీంతో ప్రజల ముందుంచి, సేంద్రియ ఎరువులతో కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు, చిరుధాన్యాలు మొదలగు ఆహార పదార్థాలు పండించడం, ఔషధ పార్కులు గా కూడా తీర్చి దిద్దబడి ఆకర్షణీయంగా నిర్వహించబడుతున్నాయని, అదే తరహాలో ప్రత్యేకమైన థీంతో, కార్పొరేషన్ పరిధిలో గుర్తించిన జీవీఎంసీ ఖాళీ స్థలాల యందు పార్కులు, గ్రీన్ బెల్ట్ ప్రాంతాలలో ఆసక్తిగల ఆర్.డబ్ల్యూ.ఏల ద్వారా అభివృద్ధి చేయుటకు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని ప్రణాళిక తయారు చేయమని ఏ.డి.హెచ్. ఎం. దామోదరరావును ఆదేశించారు. ముఖ్యంగా, సేంద్రియ ఎరువులతో తయారు చేయడానికి అనువైన ఆరోగ్యకర పంటలు, కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు, చిరుధాన్యాలు పండించడానికి ప్రాధాన్యత ఇస్తూ కమ్యూనిటీ అవసరాలు తీర్చేటట్లు, పర్యావరణం రక్షణకు తోడ్పడేటట్లు థీం పార్కులు అభివృద్ధి ప్రణాళికలు ఉండాలని ఆదేశించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్ లో జరుగుతున్న ప్రజారోగ్య నమూనాలు చాలా ఆదర్శవంతమైనవని, ఇతర కార్పొరేషన్లు వాటిని ఆదర్శంగా తీసుకోవచ్చని కమిషనర్ తెలుపుతూ ఇండోర్ లో జరుగుతున్న నూరుశాతం భూగర్భ డ్రైనేజి విధానాన్ని తప్పకుండా జివిఎంసిలో కూడా అమలు పరచాలని, దీనికి గాను మాస్టర్ ప్లాన్ ను తయారుచేయాలని ఆదేశించారు. అలాగే ఇండోర్లో చేపడుతున్న పలు ప్రజారోగ్య పనులను గూర్చి వివరిస్తూ, ఇండోర్ నమూనాలో భాగంగా ఉన్న పలు కార్యక్రమాలు, వాహన సహాయంతో చేపడుతున్న గృహ వాడకంలో గల చెత్తను, ఇంటివద్ద ప్రజలు మూడు విధాలుగా వేరుచేసి, సేకరించడం, ఒక క్రమపద్ధతిలో కేటాయించిన వాహనాలకు నేరుగా అందించే విధానాన్ని, జీవీఎంసీ లో కూడా అమలుకు చర్యలు చేపట్టాలని, ఇండోర్లో చెత్త తరలించే వాహనాలు ఏర్పాటు చేసిన విధంగా మూడు కంపార్ట్మెంట్లలో చెత్త వేయడానికి అవసరమైన వాహనాలను సమకూర్చుకోవడానికి తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని మెకానికల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

జీవీఎంసీ లో ప్రస్తుతం చేపడుతున్న మైక్రో పాకెట్ పద్ధతికి అనుగుణంగా, 6 మైక్రో పాకెట్ ప్రాంతాలకు గాను ఒక వాహనం, ఒక డ్రైవరు మరియు పారిశుధ్య కార్మికుడు ఉండే విధంగా చూడాలని ఆ వాహనాలను జియో ఫెన్సింగ్ విధానం అమలు పరచాలని సూచించారు. ఇటువంటి మంచి పద్ధతులను, ఇండోర్ ఆచరించడం వలన అక్కడ బిన్స్ రహిత నగరంగా గుర్తింపు పొందిందని కమిషనర్ అన్నారు.

జీవీఎంసీ ఇటువంటి పద్ధతులను పారిశుధ్య విభాగంలో, ఏప్రిల్ మాసం నుండి అమలులోకి తేవడానికి తగు చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే, వసూలైన తడి చెత్త

నుండి నూరు మెట్రిక్ టన్నుల బయోమిథనైజేషన్ గ్యాసు ప్లాంటును ఏర్పాటు చేయడానికి, తగు చర్యలు తీసుకోవాలని ప్రధాన ఇంజనీరును ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు రమణి, సన్యాసి రావు, ప్రధాన ఇంజనీర్ ఎం. వెంకటేశ్వరరావు, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ ఎం. మంగపతి రావు, జె.డి. (అమృత్) విజయ భారతి, చీఫ్ సిటీ ప్లానర్ విద్యుల్లత, చీఫ్ మెడికల్ ఆఫీసర్ కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, ఏ.డి.హెచ్. ఎం.దామోదర రావు, డి.సి.(రెవెన్యూ) ఎ. రమేష్ కుమార్, ఎఫ్.ఎబీ ఏ.ఓ. మల్లికాంబ, డి.పి.ఓ. చంద్రిక, మెకానికల్ విభాగపు పర్యవేక్షక ఇంజనీర్ శ్యాంసన్ రాజు, కార్యనిర్వాహక ఇంజనీరు చిరంజీవి తదితర అధికారులు పాల్గొన్నారు.

# గీతం ఆతిథ్యంలో దక్షిణాది రాష్ట్రాల వీసీల సమావేశం

విశాఖపట్నం : అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఎఐయు) ఆద్వర్యంలో ఈఏడాది ఫిబ్రవరి 24, 25 తేదీలలో జరిగే దక్షిణాది రాష్ట్రాలలోని విశ్వవిద్యాలయాల సమావేశాలకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆతిథ్యం ఇవ్వనున్నదని గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వ, డీమ్డ్, ప్రైవేటు విశ్వవిద్యాలకు చెందిన 200 మంది వైస్ ఛాన్సలర్ లు ఈ సమావేశాలలో పాల్గొంటారని ఆయన వెల్లడించారు. ఈ సమావేశాలలో ప్రధానంగా విశ్వవిద్యాలయాల పరిపాలన, నూతన సంస్కరణలు, ఆర్థిక పరిస్థితులపై వైస్ ఛాన్సర్లు చర్చిస్తారని తెలిపారు. త్వరలో జరిగే ఎఐయు జాతీయ సమావేశాలలో నూతన విద్యావిధానంపై చర్చిస్తారని ఆయన పేర్కొన్నారు.

# దేశం గర్వించే స్థాయికి యువత ఎదగాలి

## - గణతంత్ర దినోత్సవంలో పాల్గొనడం గర్వకారణం

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి




ఆంధ్రాయూనివర్శిటీ : దేశం గర్వించే స్థాయికి యువత ఎదగాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని వచ్చిన విద్యార్థులను ఆయన తన కార్యాలయంలో అభినందించారు.

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఎంతో గర్వకారణమన్నారు. ఇటువంటి అరుదైన అవకాశాలు విద్యార్థి దశలో లభించడం చిరాస్థాయిగా గుర్తుంటాయన్నారు. ప్రతీ విద్యార్థి ఉన్నత లక్ష్యాలను స్థిరపరచుకుని వాటిని సాధించే దిశగా ప్రయత్నించాలన్నారు. తమ ప్రతిభతో వర్సిటీకి, రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చే దిశగా పాటు పడాలన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్, పెరేడ్‌లో పాల్గొన్న విద్యార్థులు డి.యువరాజ్, బి.అనీల్ కుమార్, బి.గాయత్రి తుషార, బి.ఏంజిలీనా, ఎం.భావన తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పెరేడ్ విశేషాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

# కోదండరామ సహిత శ్రీ గౌరీ కేదారేశ్వర స్వామి వారిని దర్శించుకున్న కెకె.రాజు



విశాఖపట్నం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 54వార్డు మద్రిపాలెం మహారాణి వీది లో కొలువైవున్న శ్రీ శ్రీ శ్రీ కోదండరామ సహిత శ్రీ గౌరీ కేదారేశ్వర స్వామి వారిని వైసీపీ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త కెకె .రాజు సోమవారం దర్శించుకున్నారు .

ఈమేరకు ఆలయం ప్రధమ వార్షికోత్సవం వేడుకల్లో పాల్గున్న ఆయనకు ఆలయ నిర్వహకులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ ఐ టి వింగ్ అధ్యక్షులు గాది శ్రీధర్ రెడ్డి,54వార్డు అభ్యర్థి చల్లా రజిని ఈశ్వర రావు,చిరంజీవి 54వార్డు నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పంత్‌కే ఐసీసీ తొలి పురస్కారం



దుబాయ్: టీమ్ఇండియా యువ ఆటగాడు రిషభ్ పంత్ మరో ఘనత అందుకున్నాడు. ఐసీసీ కొత్తగా ఆరంభించిన 'ఈ నెల మేటి ఆటగాడు' పురస్కారానికి ఎంపికయ్యాడు. మహిళల విభాగంలో దక్షిణాఫ్రికా అమ్మాయి షబ్నిమ్ ఇస్మాయిల్ ఈ పురస్కారాన్ని దక్కించుకుంది. ఈ మేరకు ఐసీసీ ఒక ప్రకటన విడుదల చేసింది.

ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు సిరీసులో రిషభ్ పంత్ అదరగొట్టాడు. సిడ్నీ టెస్టులో 97, బ్రిస్బేన్ టెస్టులో 89లి పరుగులు చేసి జట్టుకు సిరీస్ విజయం అందించాడు.

అతడి ప్రదర్శనకు గాను ఐసీసీ ఈ పురస్కారాన్ని ప్రకటించింది. మరో ఇద్దరు నామినీలతో పోటీపడ్డ పంత్‌కు అత్యధికంగా ఓట్లు పడ్డాయి.

# క్రీడా రాజధానిగా విశాఖ

## వైఎస్ఆర్ టీ -20 ప్రీమియర్ లీగ్ టోర్నీ ని ప్రారంభించిన వంశీ కృష్ణ శ్రీనివాస్



మద్దిలపాలెం : విశాఖ లో వైస్సార్ టి-20 క్రికెట్ సంబరాలు లో భాగంగా వై ఎస్ ఆర్ టీ -20 ప్రీమియర్ లీగ్ సోమవారం వాల్తేర్ రైల్వే క్రికెట్ స్టేడియం లో వైసీపీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ చేతులమీదుగా ఘనంగా ప్రారంబించారు. హెచ్ సీ ఏ వారియర్స్ vs నేవీ షిప్ అవేంజర్స్ మధ్య మ్యాచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ టాస్ వేశారు. అనంతరం జాతీయ గీతం జనగణమన ఆలపించి , క్రికెట్ మ్యాచ్ లో ప్లెయిర్స్ పాల్గొన్నారు. అనంతరం వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖ క్రీడల రాజధాని కాబోతున్నదని, అన్ని విధాలుగా అవకాశాలను క్రీడాకారులు క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో నిర్వహకులు విద్యా సాగర్, శ్రీకాంత్, గోపాల్ తో పాటు జట్టు సభ్యులు పాల్గొన్నారు.



ఈ నెల ఫిబ్రవరి 17వ తేదీ నుంచి ప్రారంభం కానున్న విశాఖ శ్రీ శారదాపీఠం వార్షిక మహోత్సవాల ఆహ్వాన పత్రికను డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గౌతమ్ సవాంగ్ కు అందజేస్తున్న పీఠం శిష్య బృందం

# స్వచ్ఛ భారత్ పై దృష్టి సారించాలి

## - ఆర్కేబీచ్ లో పుల్సాస్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



విశాఖపట్నం : భారత ప్రధాని ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరము జరుగుతున్న స్వచ్ఛభారత్ స్వచ్ఛ్ పక్వాడా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం కూడా రామకృష్ణ బీచ్ లో క్లీనింగ్ చేయడం జరిగింది ఇందులో భాగంగా విశాఖ పట్టణానికి చెంది నా పుల్సున్ గ్రూపులో ఉద్యోగులతో పాట ఎస్ టి పి ఐ సాఫ్ట్వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా వారు మరియు యు పలు ఐటీ కంపెనీ ఉద్యోగస్తులు పాల్గొన్నారు ఇందులో భాగంగా పుల్సున్ గ్రూప్ సీఈఓ డాక్టర్ శ్రీను బాబు మాట్లాడుతూ ప్రతి ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని మరియు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు అదేవిధంగా తమ సంస్థ యొక్క ఉద్యోగులు ప్రతి సంవత్సరం ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమానికి పాల్గొన్న సహ ఐటి సంస్థలు మరియు ఎస్ టీ పి ఐ సిబ్బంది వారికి కృతజ్ఞతలు తెలిపారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com